# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 162 శనివారం 17 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


## తెలంగాణ రాష్ట్రానికి
# మరో దిగ్గజ కంపెనీ

- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 16 :** తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు - మిగతా 2 లో

## ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందన్న కవిత
- రేవంత్ పాలన పక్కన పెట్టేశారని విమర్శ
- రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటామని వెల్లడి

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 16 :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని, బలమైన అభ్యర్థిని నిలబెడతామని ఆమె ప్రకటించారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి - మిగతా 2 లో

## డిండి ప్రాజెక్టు రద్దు చేయకపోతే ఉద్యమమే



- డీకే అరుణ హెచ్చరిక
- పాలమూరు నీటిని డిండికి తరలించి రైతులను మోసం చేస్తున్నారని డీకే అరుణ ఆరోపణ
- జిల్లాకు మేలు చేయనప్పుడు రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎందుకని ప్రశ్న
- పదేళ్లలో ఆర్డీఎస్‌కు కేసీఆర్ చేసిందేమీ లేదని విమర్శ

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 16 :** డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే రద్దు చేయాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. - మిగతా 2 లో

## డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలకు రూ.260 కోట్ల విరాళాలు!

- డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ భారీ విరాళాలు
- కోల్‌కతాకు చెందిన టైగర్ అసోసియేట్స్ నుంచి రూ.260 కోట్లు
- ఏఐఏడీఎంకేకు రూ.135 కోట్లు, డీఎంకేకు రూ.125 కోట్లు
- లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్‌తో సంస్థకు సంబంధాలు



2 లో..

## ఢిల్లీ పోలీసుల అదుపులో అభిజీత్ దీప్కే

- అభిజీత్ దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- తిరంగా యాత్రకు బయలుదేరిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు
- 'తిరంగా యాత్ర'కు పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ అధినేత
- 'నాపై ఏం ఆరోపణలు మోపారు?' అంటూ పోలీసులతో వాగ్వాదం



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 16 :** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. కన్నాట్ ప్లేస్ వద్ద 'లెహ్రా దో తిరంగా' పేరుతో ఆందోళన చేపట్టేందుకు పిలుపునిచ్చింది. ఝుండేవాలన్‌లోని తన నివాసం నుంచి బయలుదేరిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీకి అనుమతి లేనందునే అదుపులోకీ తీసుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో - మిగతా 2 లో

## భారత్-అమెరికా
# వాణిజ్య ఒప్పందం



- చర్చలు చివరి దశలో ఉన్నాయన్న నిర్మల!
- వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల
- ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి
- ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం
- బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ సమావేశాల్లో వ్యాఖ్యలు

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 16 :** భారత్-అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన - మిగతా 2 లో




## ప్రపంచానికి 'ఏఐ వార్మ్'ల ముప్పు

- ముందే హెచ్చరిస్తున్న నిపుణులు!
- ఇంటర్నెట్‌కు పొంచి ఉన్న 'ఏఐ వార్మ్' అనే కొత్త ప్రమాదం
- స్మార్ట్ టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాలలో స్వయంగా వ్యాపించే సామర్థ్యం
- 2026 చివరి నాటికి చిన్న ఏఐ మోడళ్లు ఈ సామర్థ్యాన్ని పొందవచ్చని అంచనా

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 16 :** టెక్నాలజీ ప్రపంచంలో సరికొత్త ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 'ఏఐ వార్మ్' పేరుతో పిలుస్తున్న ఈ ముప్పు గురించి ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ తన ఫ్రాంటియర్ రెడ్ - మిగతా 2 లో

## రాయలసీమలో
# ఎన్నికల ఉద్రిక్తతలు



- స్థానిక ఎన్నికల నామినేషన్ల వేళ రాయలసీమలో ఘర్షణలు
- వైసీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడ్డారంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు
- పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి దాడులకు పాల్పడ్డారని ఆరోపణ
- ఘటనలకు సంబంధించిన వీడియో ఆధారాలను ఈసీకి సమర్పించిన నేతలు
- అధికారులను భయపెడుతున్నారని పెద్దిరెడ్డి కుటుంబంపై ఫిర్యాదు

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 16 :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రాయలసీమలో తీవ్ర - మిగతా 2 లో

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు
# పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు
- ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ
- ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు
- దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం
- దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 16 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను వారు సమర్పించారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని అమ్మవారి దర్శనానికి తీసుకువెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను, ఆయన అర్ధాంగి సారెను అమ్మవారికి సమర్పించారు.దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు.

దసరా నవరాత్రుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పుంగనూరులో దాడుల వెనుక కుట్రకు
# నేనే ప్రత్యక్ష సాక్షిని

- బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్
- పుంగనూరు ఘటనల వెనుక పెద్దిరెడ్డి కుటుంబం కుట్ర ఉందన్న రామచంద్రయాదవ్
- స్థానిక ఎన్నికలు ముగిసే వరకు వారిని జైల్లో పెట్టాలని డిమాండ్
- నామినేషన్ల వేళ వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర ఘర్షణ
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు, కొనసాగుతున్న ఉద్రిక్తత

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 16 :** చిత్తూరు జిల్లా పుంగనూరులో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన దాడుల వెనుక వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కుట్ర ఉందని బీసీవై - మిగతా 2 లో

# సంపాదకీయం

## సౌదీ కష్టాలు



యెమెన్ హౌతీల దాడులకు జడిసి సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ బంకర్లలో దాక్కుంటున్నారనీ, ఎప్పటికప్పుడు నివాసభవనాలు మారుస్తు న్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతున్న తరుణంలో, ఆయన మళ్ళీ తెరమీదకు వచ్చి, మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించి, హౌతీలకు హెచ్చరికలు చేశారు. సౌదీ అరేబియాపై వరుస దాడులు చేస్తున్న హౌతీలు తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని ప్రకటిస్తూ, వారిమీద తాము చేస్తున్న పోరాటాన్ని భళా అని ప్రశంసించుకుంటూ, సౌదీ రాజ్యాన్ని భద్రంగా కాపాడుకుంటామని క్యాబినెట్ ప్రతిజ్ఞచేసింది. దశాబ్దకాలంగా ఎన్నడూ లేనిరీతిలో సౌదీ మీద హౌతీలు విరుచుకుపడుతున్నారు. సౌదీ విమానాశ్రయాలు, ఇంధన స్థావరాలు, నౌకామార్గాలు లక్ష్యంగా వారి దాడులు సాగుతున్నాయి. రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మీద ఇటీవల జరిగిన దాడి సౌదీని వణికించింది, మిగతా ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ దాడిలో పదిహేనుమంది మరణించారు, మూడువందలకు పైగా గాయపడ్డారు. ఈ భయానకదాడికి సంబంధించిన వీడియోలు టెలిజన్ చానెళ్ళలోనూ, సామాజిక మాధ్యమాల్లోనూ విస్తృతంగా ప్రచారమై హౌతీలకు ఇంత శక్తి ఎక్కడిదని ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి. ఈ ఘటన తరువాత నుంచి యువరాజు బయటప్రపంచానికి కనిపించకుండా పోవడంతో అంతర్జాతీయ మీడియాలో కథనాలకు లెక్కలేకపోతున్నది.హౌతీల దాడులు యువరాజును ఉక్కిరిబిక్కిరిచేస్తున్నాయి. కేవలం చమురు మీద ఆధారపడి ఎంతోకాలం నిలవడం ఈ ఈవీ యుగంలో కష్టం కనుక, పర్యాటకాన్ని పెంచుకోవాలని, పెట్టుబడులను ఆకర్షించాలని ఆయన అనేక కలలుకన్నాడు, ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు. కానీ, హౌతీ దాడులు సౌదీ భద్రతను సవాలు చేశాయి, పెట్టుబడుల విషయంలో నమ్మకాన్ని తగ్గించాయి. రియాద్ ఘటన జరిగిన మర్నాడు కూడా హౌతీలు సమీప ప్రాంతంలోనే మరో దాడి జరిపి తమ శక్తిని ప్రకటించుకున్నారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో 12 శాతం జరిగే బాబ్ ఎల్ మాండెబ్ జలసంధిని తమ ఆధీనంలోకి తెచ్చుకోవడానికి సౌదీ మద్దతు ఉన్న యెమెన్ ప్రభుత్వ బలగాలు ప్రయత్నిస్తుండటంతో, ఎర్ర సముద్ర తీరంలో పోరాటం తీవ్రమైంది. దీనికి ప్రతిగా, ఇరాన్ మద్దతున్న హౌతీలు సౌదీ విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు చేస్తున్నారు. హోర్ముజ్ జలసంధి మీదుగా చమురు నౌకల రాకపోకలు చాలా కష్టమైపోతూండటంతో ఇంధన ఎగుమతులకు ఎర్ర సముద్రమార్గం మరింత ముఖ్యమైపోయింది. బుధవారం హోర్ముజ్ సమీపంలో ఒక చమురు ట్యాంకర్‌ను ఇరాన్ ముంచివేయడం కూడా మధ్యంతర ఎన్నికల ముందు ట్రంప్‌మీద చమురు ఒత్తిడి పెంచడంలో భాగమే. ఖతార్, అరబ్ ఎమిరేట్స్ సమీప సముద్రజలాల్లోకి కూడా ఈ దాడులను విస్తరిస్తూ చమురు ధరలు తగ్గకుండా చూడటం ఇరాన్ లక్ష్యంగా కనిపిస్తోంది. మూడురోజుల క్రితం కేవలం ఒక్కరోజులోనే ఐదుట్యాంకర్లమీద ఇరాన్ దాడులు చేసింది.హౌతీలను చావుదెబ్బకొట్టాలన్న ప్రయత్నం అనాదిగా సాగుతూనే ఉంది. గాజా యుద్ధం జరుగుతున్నప్పుడు వారు ఇజ్రాయెల్‌కు పోతున్న నౌకలమీద దాడులు చేయడం, అమెరికా బ్రిటన్ కలసికట్టుగా ప్రతీకారం తీర్చుకోవడం తెలిసిందే. గత ఏడాది అమెరికా నిరంతర దాడులతో విరుచుకుపడి కూడా హౌతీలను అణచలేకపోయింది. యెమెన్‌లోని కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకుంటూ మరింత బలపడుతున్న హౌతీలు గతనెల ఒక 'లోకల్ మేడ్' సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్‌తో అమెరికా తయారీ ఎఫ్--15 యుద్ధవిమానాన్ని నేలకూల్చి, దాని నాలుగునిముషాల వీడియోతో తమ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పారు. తాము ఎంతటి యుద్ధానికైనా సంసిద్ధంగా ఉన్నామన్న సందేశం ఆ చర్యలో ఉంది. సౌదీ--హౌతీ ఘర్షణ మక్కా మదీనా వరకూ చేరి, ఇప్పుడు ఏకంగా పౌర విమానాశ్రయాల వరకూ విస్తరించడం ఆందోళన కలిగించే పరిణామం. ఇరాన్ మద్దతు ఉన్నప్పటికీ, సర్వస్వతంత్రంగా వ్యవహరించే హౌతీలను దారికి తేవడం అంత సులభం కాదు. సౌదీపక్షాన హౌతీలమీద విరుచుకుపడటానికి ఇజ్రాయెల్ సిద్ధపడినప్పటికీ యువరాజు అంగీకరించకపోవడం సరైన నిర్ణయం. ఇరాన్ మధ్యవర్తిత్వంలో కేవలం చర్చలు, ఇచ్చిపుచ్చుకోవడాలతో మాత్రమే హౌతీలను కాస్తంత లొంగదీయడం సాధ్యం. 'రెడ్‌లైన్' దాటవద్దని హెచ్చరించడం వినా హౌతీలను నియంత్రించలేకపోతున్న సౌదీ యువరాజు ఎంబీఎస్‌కు ఈ పరిణామాలు ఒక పెద్ద సవాల్.

# పుంగనూరులో దాడుల వెనుక కుట్రకు నేనే ప్రత్యక్ష సాక్షిని

**మొదటిపేజీ తరువాయి -** పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ దాడులకు పూర్తి బాధ్యత వారిదేనని, ఎంపీ మిథున్‌రెడ్డి కుట్రకు తానే ప్రత్యక్ష సాక్షినని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షలో ఉన్న తాను రాత్రి పన్నెండు గంటల సమయంలో మేడపైకి వెళ్లగా, పక్కనే ఉన్న గెస్ట్ హౌస్ లో మిథున్ రెడ్డి తన అనుచరులు, గూండాలతో సమావేశమై ఈ దాడులకు వ్యూహరచన చేశారని ఆయన వెల్లడించారు. స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి, ఎన్నికలు ముగిసే వరకు జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుట్రపై సమగ్ర విచారణ జరిపి, పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులందరినీ అరెస్ట్ చేయాలని కోరారు. చంద్రబాబుకు పెద్దిరెడ్డి కుటుంబంతో లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు.శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తొలిరోజే పుంగనూరు రణరంగంగా మారింది. నామినేషన్ దాఖలు చేసేందుకు



వైసీపీ నేతలు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలో, ఎంపీ మిథున్‌రెడ్డికి సంబంధించిన వాహనాలు టీడీపీ కార్యకర్తలపైకి దూసుకెళ్లాయని, వైసీపీ శ్రేణులు టీడీపీ కార్యకర్తలపై దాడికి దిగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఘటనా స్థలానికి చేరుకున్న చిత్తూరు ఎస్పీ ధీరజ్ కొనుబిల్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేశారు. అనంతరం టీడీపీ, వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపించివేసి, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. అయితే, టీడీపీ కార్యకర్తల నిరసనల మధ్య ఎంపీ మిథున్‌రెడ్డి చాలాసేపు నామినేషన్ల కార్యాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసులు ఆయనను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బయట టీడీపీ శ్రేణులు ఆందోళన కొనసాగించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇదే తరహాలో తిరుపతిలోని నామినేషన్ కేంద్రం వద్ద కూడా ఘర్షణలు చెలరేగినట్లు సమాచారం. మొత్తంగా, నామినేషన్ల తొలిరోజే జరిగిన ఈ హింసాత్మక ఘటనలతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## దిల్లీ పోలీసుల అదుపులో అభిజీత్ దీప్కే

**మొదటిపేజీ తరువాయి -** కన్నాట్‌ప్లేస్‌లో భారీగా పోలీసుల బలగాలు మోహరించాయి.అంతకుముందు తిరంగా ర్యాలీ నేపథ్యంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు దల్లీ పోలీసులు ముందస్తు నోటీసులు జారీ చేశారు. 20మంది పోలీసులు దిల్లీలోని దీప్కే నివాసానికి వెళ్లి కనాట్ ప్లేస్‌లో ఆందోళన నిర్వహించకూడదని ఆంక్షలతో కూడిన నోటీసులిచ్చారు. ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేసిన పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం బీఎన్?ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం ఆంక్షలు అమలులో ఉన్నాయని దీప్కేకు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఢిల్లీ పరిధిలో 6 వేల మందికి పైగా పోలీసులు, 220 కంపెనీల సీఏపీఎఫ్ బలగాలను రంగంలోకి దించారు.సీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు దిల్లీ కనాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ వద్ద 'లహరా దో తిరంగా' పేరిట ర్యాలీకి అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. కానీ ఈ ర్యాలీ అనుమతి లేదని చెప్పిన పోలీసులు, జాతీయ జెండాను ఎగురవేసేందుకు ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని కేటాయిస్తామని ప్రతిపాదించారు. దీంతోపాటు పరిపాలనాపరమైన కారణాలతో సెంట్రల్ పార్క్‌ను శుక్ర, శనివారం మూసివేస్తున్నట్లు దిల్లీ మున్సిపల్ కౌన్సిల్ ప్రకటించింది.ఈ నిరసనల నేపథ్యంలో శుక్రవారం దిల్లీలో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని దిల్లీ పోలీసులు ప్రకటించారు. "2026 అక్టోబర్ 16న దిల్లీలోని కన్నాట్ ప్లేస్, సెంట్రల్ పార్క్ వద్ద జరగనున్న సమావేశం దృష్ట్యా ఈ పరిసర ప్రాంతాల్లోని ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ప్రయాణికులు ఇది గమనించి అందుకు తగ్గట్లుగా ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నాం. వీలైనంత వరకు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలని, ట్రాఫిక్ సిబ్బంది సూచనలను పాటించాలని కోరుతున్నా" అని దిల్లీ ట్రాఫిక్ పోలీసులు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ప్రపంచానికి 'ఏఐ వార్మ్'ల ముప్పు

**మొదటిపేజీ తరువాయి -** టీమ్ పరిశోధనలో హెచ్చరించింది. డేటా సెంటర్లతో సంబంధం లేకుండా, ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయిన సాధారణ గృహోపకరణాలలోకి చొరబడి, తమంతట తాముగా వ్యాపించగల సామర్థ్యం చిన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడళ్లకు త్వరలోనే రావచ్చని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇది ఇంటర్నెట్ భద్రతకు పెను సవాలుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.సాధారణంగా కంప్యూటర్ వైరస్‌లు కోడ్ రూపంలో ఒక పరికరం నుంచి మరొకదానికి వ్యాపిస్తాయి. కానీ, ఏఐ వార్మ్‌లు దీనికి భిన్నం. వీటిని 'వెయిట్-బేస్డ్ రెప్లికేటర్లు' అని పిలుస్తున్నారు. అంటే, ఇవి కేవలం కోడ్‌ను కాకుండా, తమ ఏఐ మోడల్ బరువు మొత్తాన్ని మోసుకెళతాయి. స్మార్ట్ టీవీలు, రిఫ్రిజిరేటర్లు, సెక్యూరిటీ కెమెరాలు, చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సుల వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పరికరాలను లక్ష్యంగా చేసుకుని, వాటి హార్డ్‌వేర్‌పై తమను తాము ఇన్‌స్టాల్ చేసుకుంటాయి. అక్కడి నుంచి నెట్‌వర్క్‌లోని ఇతర పరికరాలకు వ్యాపిస్తాయి. వీటికి సెంట్రల్ కమాండ్ వ్యవస్థ ఉండదు కాబట్టి, ఒక్కసారి వ్యాపించడం మొదలుపెడితే వీటిని అరికట్టడం చాలా కష్టమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈ ముప్పుపై ఆంత్రోపిక్ రెడ్ టీమ్ బృందం పలు ప్రయోగాలు నిర్వహించింది. గూగుల్‌కు చెందిన 'జెమ్మా 4' (26దీ పారామీటర్ల) మోడల్‌ను చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సులపై విజయవంతంగా నడిపారు. అయితే, దాని వేగం చాలా నెమ్మదిగా (సెకనుకు 0.39 టోకెన్లు) ఉన్నట్లు గుర్తించారు. 30 బిలియన్ల కంటే తక్కువ పారామీటర్లు ఉన్న చిన్న ఏఐ మోడళ్లు ఇప్పటికే లక్ష్యాలను గుర్తించడం, యాక్సెస్ పొందడం, తమను తాము ఇన్‌స్టాల్ చేసుకోవడం వంటి పనులను విడివిడిగా చేయగలవని తేలింది. అయితే, ఈ ప్రక్రియలన్నింటినీ ఒకేసారి తప్పుల్లేకుండా పూర్తిచేసే సామర్థ్యం ప్రస్తుతానికి వాటికి లేదు. కానీ, ఏఐ మోడళ్ల అభివృద్ధి వేగాన్ని బట్టి చూస్తే, 2026 చివరి నాటికి ఈ సామర్థ్యాన్ని అవి అందుకోవచ్చని ఆంత్రోపిక్ అంచనా వేస్తోంది.ప్రస్తుతానికి ఇలాంటి 'ఏఐ వార్మ్'లు వాస్తవ ప్రపంచంలో ఇంకా ఆవిర్భవించలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పరిశోధనలో భాగంగా జరిపిన ప్రయోగాలు కూడా సులభతరం చేసిన నియంత్రిత వాతావరణంలో జరిగాయి. నిజ జీవితంలో వాటి వ్యాప్తి ఇంకా కష్టతరంగా ఉండొచ్చు. అయితే, ఈ పరిశోధనను ఒక ముందస్తు హెచ్చరికగా భావించాలని ఆంత్రోపిక్ సూచించింది. భవిష్యత్తులో ఈ ముప్పును ఎదుర్కోవడానికి వినియోగదారులు, ఐఓటీ పరికరాల తయారీదారులు భద్రతా ప్రమాణాలను కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది. డిఫాల్ట్ సెట్టింగ్స్‌ను మెరుగుపరచడం, అనవసరమైన పోర్ట్‌లను మూసివేయడం వంటి చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

## డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలకు రూ.260 కోట్ల విరాళాలు!

**మొదటిపేజీ తరువాయి -** తమిళనాడు రాజకీయాల్లో బద్ధ విరోధులైన డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి భారీగా నిధులు అందిన విషయం వెలుగులోకి వచ్చింది. కోల్‌కతా కేంద్రంగా పనిచేసే టైగర్ అసోసియేట్స్ అనే లాటరీ సంస్థ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు పార్టీలకు కలిపి ఏకంగా రూ. 260 కోట్ల విరాళాలు అందించింది. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ద్వారా ఈ కీలక సమాచారం బయటపడింది.టైగర్ అసోసియేట్స్ సంస్థ, ఏఐఏడీఎంకేకు ఆరు లావాదేవీల ద్వారా రూ. 135 కోట్లు, డీఎంకేకు 14 లావాదేవీల ద్వారా రూ. 125 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఇది ఆ ఏడాది ఆయా పార్టీలకు అందిన మొత్తం విరాళాల్లో చాలా పెద్ద మొత్తం. ఏఐఏడీఎంకేకు వచ్చిన మొత్తం విరాళాలు రూ. 161.36 కోట్లు కాగా, అందులో దాదాపు 81 శాతం వాటా టైగర్ అసోసియేట్స్ నుంచే రావడం గమనార్హం. అదేవిధంగా, డీఎంకేకు అందిన రూ. 191.19 కోట్ల విరాళాల్లో 65 శాతానికి పైగా ఇదే సంస్థ నుంచి సమకూరింది.అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ సంస్థ ఇచ్చిన విరాళాలు రెట్టింపు కంటే ఎక్కువగా ఉన్నాయి. 2024-25లో ఈ రెండు పార్టీలకు కలిపి రూ. 110 కోట్లు ఇచ్చిన టైగర్ అసోసియేట్స్, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ.370 కోట్లు అందించింది.ఈ సంస్థకు ప్రముఖ లాటరీ వ్యాపారి శాంటియాగో మార్టిన్‌తో సంబంధాలు ఉన్నాయి. టైగర్ అసోసియేట్స్ భాగస్వామిగా ఉన్న సుబ్బయ్యన్ నాగరాజన్, మార్టిన్‌కు చిరకాల సహచరుడు. కార్పొరేట్ రికార్డుల ప్రకారం, వీరిద్దరూ మరో సంస్థలో కూడా భాగస్వాములుగా ఉన్నారు. గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంలో అతిపెద్ద కొనుగోలుదారుగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ నిలిచింది. ఆ సంస్థ డీఎంకేకు బాండ్ల రూపంలో రూ. 509 కోట్లు ఇచ్చింది. అయితే, ఫ్యూచర్ గేమింగ్, టైగర్ అసోసియేట్స్ వేర్వేరు సంస్థలని, టైగర్ అసోసియేట్స్ ఇచ్చిన విరాళాలకు మార్టిన్ వ్యక్తిగతంగా నిధులు సమకూర్చారా అనే దానికి ప్రత్యక్ష ఆధారాలు లేవని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.టైగర్ అసోసియేట్స్‌తో పాటు పలు ఎలక్టోరల్ ట్రస్టులు కూడా ఈ పార్టీలకు భారీగా నిధులు సమకూర్చాయి. ట్రయ ఆఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ డీఎంకేకు రూ.15 కోట్లు, ఏఐఏడీఎంకేకు రూ.5 కోట్లు ఇవ్వగా, జైభారత్ ఎలక్టోరల్ ట్రస్ట్ వరుసగా రూ.4 కోట్లు, రూ.3 కోట్లు అందించింది. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ డీఎంకేకు రూ.25 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఈ మూడు ట్రస్టులు, టైగర్ అసోసియేట్స్ కలిపి అందించిన విరాళాలు రూ.312 కోట్లు. అంటే, ఈ రెండు పార్టీల మొత్తం విరాళాల్లో ఇది సుమారు 88.5 శాతం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, ముఖ్యంగా 2026 ఫిబ్రవరి, మార్చిలో ఈ భారీ విరాళాల బదిలీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కీలక ఎన్నికల ముందు తమిళనాడులోని ప్రధాన ద్రవిడ పార్టీల రాజకీయ నిధులు కేవలం కొద్దిమంది వనరులపైనే కేంద్రీకృతమై ఉన్నాయనడానికి ఈ నివేదికలు అద్దం పడుతున్నాయి.

## ఖైరతాబాద్ ఉపఎన్నికలోబలమైన అభ్యర్థిని నిలబెడతాం

**మొదటిపేజీ తరువాయి -** రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉండి క్షేత్రస్థాయిలో పోరాడతామని కవిత స్పష్టం చేశారు. నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పనులను వెంటనే పునరుద్ధరించి పూర్తి చేయాలని కోరారు. పారదర్శకత కోసం ఇకపై అన్ని ఎన్నికలను ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్లోబల్ సమ్మిట్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు.

# పుంగనూరు ఘర్షణలపై ఎస్పీ ధీరజ్ ప్రెస్ మీట్

**పుంగనూరు నామినేషన్ల ప్రక్రియలో తీవ్ర ఉద్రిక్తత**

**వైసీపీ వర్సెస్ టీడీపీ**

**గేట్లు, బారికేడ్లను ఢీకొట్టి లోపలికి ప్రవేశించిన వాహనాలు**

**అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొని పలువురికి గాయాలు**

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలన్న అన్నమయ్య జిల్లా ఎస్పీ**



పుంగనూరులో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య ప్రారంభమైంది. వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తన అనుచరులతో కలిసి నామినేషన్ కేంద్రానికి రావడం ఘర్షణకు దారితీయడం తెలిసిందే. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి వైసీపీ శ్రేణులు వ్యవహరించాయని, ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో పలువురు గాయపడ్డారని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ తెలిపారు. దీనిపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జరిగిన ఘటనను వివరించారు."పుంగనూరు మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఈరోజు నామినేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో వైసీపీకి చెందిన ఎంపీ మిథున్ రెడ్డి, ఆయన అనుచరులు, అభ్యర్థులు సుమారు 100 మంది తమ నివాసం నుంచి ఆరు వాహనాల్లో నామినేషన్ కేంద్రానికి బయలుదేరారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలోకి అభ్యర్థి, మరో ఇద్దరు మాత్రమే రావాలి. కానీ, దాన్ని ఉల్లంఘించి, వాహనాలతో అతివేగంగా అక్కడ ఉన్న స్టాపర్లను, గేటును ఢీకొట్టుకుని లోపలికి వచ్చారు.దీన్ని అక్కడ ఉన్న టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వెంటనే మా పోలీస్ సిబ్బంది జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అదే సమయంలో, ఒక వాహనం నామినేషన్ కేంద్రంలోకి అతివేగంగా, అజాగ్రత్తగా దూసుకువచ్చి అక్కడి జనం మీదకు వెళ్ళింది. ఈ ఘటనలో కొందరికి గాయాలయ్యాయి. వారిని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించాం. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు మా బలగాలన్నింటినీ అక్కడికి తరలించి, గుంపును చెదరగొట్టాం. ఎంపీ గారిని ఒక గదిలో ఉంచాం. బయట గుంపు మొత్తం చెదిరిపోయిన తర్వాత, ఎంపీని సురక్షిత ప్రాంతానికి పంపించాం.ఈ సంఘటనలో ఎవరైతే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించారో, వారిని కఠినంగా శిక్షిస్తామని మా పోలీసు శాఖ తరఫున తెలియజేస్తున్నాను. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం" అని ఎస్పీ స్పష్టం చేశారు.మరోవైపు, ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి డీఎస్‌బీవీ స్వామి కూడా తీవ్రంగా స్పందించారు. వైసీపీ శ్రేణుల తీరును ఖండిస్తున్నామని అన్నారు. పుంగనూరులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.ఈ సంఘటనతో పుంగనూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ**

**పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ**

**2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య**



కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు.హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు."ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రాయలసీమలో ఎన్నికల ఉద్రిక్తతలు

**మొదటిపేజీ తరువాయి -** ఉద్రిక్తతలకు దారితీసింది. పలు ప్రాంతాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతూ, ప్రతిపక్షాలను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ టీడీపీ రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) ఫిర్యాదు చేసింది.ఈ మేరకు టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, అశోక్‌బాబు తదితరులు శుక్రవారం ఎస్ఈసీ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల కమిషనర్‌ను కలిశారు. రాయలసీమలోని పుంగనూరు, రాయచోటి, ధర్మవరం, తిరుపతి నియోజకవర్గాల్లో వైసీపీ విధ్వంసం సృష్టించిందంటూ వారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి స్వయంగా దాడులకు పాల్పడ్డారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు.పుంగనూరు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులు టీడీపీ కార్యకర్తలు, ప్రజలపైకి కాన్వాయ్‌తో దూసుకెళ్లి భయానక వాతావరణం సృష్టించారని వర్ల రామయ్య ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో దృశ్యాలను వారు ఎన్నికల సంఘానికి ఆధారాలుగా సమర్పించారు.పెద్దిరెడ్డి కుటుంబం అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తోందని టీడీపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ నేతల దౌర్జన్యాలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని వారు ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ ఫిర్యాదుతో రాయలసీమలో స్థానిక ఎన్నికల రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

**మొదటిపేజీ తరువాయి -** న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు.ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

# తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ

**మొదటిపేజీ తరువాయి -** చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# డిండి ప్రాజెక్టు రద్దు చేయకపోతే ఉద్యమమే

**మొదటిపేజీ తరువాయి -** పాలమూరు రైతులకు కేటాయించిన నీటిని డిండికి తరలించి, స్థానిక రైతుల ప్రయోజనాలకు నష్టం కలిగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ ప్రాజెక్టును రద్దు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. మహబూబ్‌నగర్‌లో పాలమూరు-రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్టులపై బీజేపీ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీకే అరుణ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కుర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకు? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చేయడం ద్వారా రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్... ఆర్డీఎస్ కోసం చేసిందేమీ లేదని డీకే అరుణ దుయ్యబట్టారు. రైతులు, అసంపూర్తిగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందని ఆరోపించారు. పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ తక్షణమే పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పాలమూరు రైతుల నీటి హక్కులను కాపాడేందుకు బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గా అమ్మవారిని
# దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్.బి.నగర్ అక్టోబర్ 16 ( తొలివార్త ):** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఎల్‌బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రాంచందర్ గారు, ఈఓ శ్రీమతి స్నేహలత గారు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి, అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట మహేష్ యాదవ్, మధుసాగర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన
### ట్రాఫిక్ నూతన ఎస్ఐ కేశవ్



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** భద్రాచలంలో నూతన ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పడాల కేశవ్ శుక్రవారం భద్రాచలం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నూతన ట్రాఫిక్ ఎస్ఐ పడాల కేశవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణపై గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాల పై కఠినంగా వ్యవహరిస్తూ పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి భద్రాచలం ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ ఎన్నికల ప్రచార రథం ప్రారంభించిన
### ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి సంబంధించిన జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్ ప్రచారం రథంను, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం హైదరాబాదులో, జెండా ఊపి,రిబ్బన్,కట్ ,చేసి, ప్రారంభించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ, జిల్లాల, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్గనైజర్, తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్, డా. గడల శ్రీనివాసరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ, సూచనలు చేశారు. ఈ గ్రాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థి, గెలుపు కోసం, కేవలం ఎన్నికల ప్రచార, ఎక్స్ప్రెస్ వాహనంగా కాకుండా, జిల్లాలోని ప్రజా సమస్యలపై యువత సమస్యలను నిరంతరం తెలుసుకునే ప్రజాసేవా వేదికగా కొనసాగాలని,ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ కు సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి, గడల శ్రీనివాస్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు రెడ్డి
### బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం.
### శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.



**మేడిపల్లి, అక్టోబర్ 16 ( తొలివార్త ):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి రాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ముందుండి పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగుతూ, నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. సేవా దృక్పథంతో పార్టీకి మరింత గుర్తింపు తీసుకువస్తూ, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చౌటుప్పల్ మండలం మల్కాపురం ఐటీ పార్కులో సిలిండర్ పేలుడు
### ఒకరు మృతి,ఒకరికి గాయాలు

**చౌటుప్పల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలందండు మల్కాపురం గ్రామంలోని ఐటీ పార్కులో గల ఆక్సి నౌ మెడికల్ ఇండస్ట్రియల్ గ్యాసెస్ కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో సిలిండర్ పేలి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కంపెనీలో డైలీ లేబర్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ కుమార్ (21)నివాసందండు మల్కాపురం గ్రామం అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా అదే కంపెనీలో పనిచేస్తున్న దండు మైలారం గ్రామం,ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన మాథరి హరిప్రసాద్ (23)తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిఐ జి.మన్మథ కుమార్ తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు ఎంపీడీవో కార్యాలయం సందడి
### ఎంపీడీవో ముత్యాలరావు ఆధ్వర్యంలో ఏడవ రోజు వేడుకలు





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** అశ్వాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ముత్యాలరావు ఆధ్వర్యంలో ఏడవ రోజు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బతుకమ్మను తీరొక్క రంగురంగుల పూలతో అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పాటలు, ఆటలతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో ముడిపడిన సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మండలంలోని ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు,తెలుపుతున్నానని,పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ బి.శాంతి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కుల వివక్షతను కట్టడి చేయాలి
### ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
### జిల్లా ఎస్పీని కోరిన యాదాద్రి భువనగిరి జిల్లా దళిత సంఘాల నాయకులు



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లాలో కుల వివక్షతకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పండుగల సందర్భంగా చోటుచేసుకున్న కుల వివక్షత ఘటనలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్‌ను కోరారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా వినాయక చవితి, బోనాలు, బతుకమ్మ పండుగల సందర్భంగా కుల వివక్షత కారణంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలపై పలు దాడులు జరిగినట్లు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్షతకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీబీనగర్ మండలం గూడూరు, భువనగిరి మండలం హన్మాపూర్, మోత్కూరు మండలం అమ్మనబోలు, ఆత్మకూరు (ఎం.) మండలం టి.రేపాక గ్రామాల్లో జరిగినట్లు పేర్కొన్న కుల వివక్షత ఘటనలను నాయకులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా ఘటనలపై సమగ్రంగా పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కులం పేరుతో అవమానించడం, వివక్ష చూపడం, దాడులకు పాల్పడటం వంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్షతకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేసే వాతావరణాన్ని కల్పించాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఫిర్యాదులపై తక్షణ స్పందన, బాధితులకు రక్షణ, చట్టపరమైన చర్యల అమలు ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీకి సన్మానం ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. జిల్లాలో కుల వివక్షత నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు రవివర్ధన్, సురుపంగ శివలింగం, డి. మోహన్ బాబునాయక్, కుల వివక్ష పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బర్రె సుదర్శన్, ఇటుకల దేవేందర్, నాగారం శంకర్, వడ్డేపల్లి దాసు, బొడ్డు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఇట్లు:**

బండారు రవివర్ధన్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా.

## రూ.2.50 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసిన
### ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామపంచాయతీలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం లక్ష్యంగా చేపడుతున్న ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం స్థానిక ప్రాంత అభివృద్ధిలో కీలక ముందడుగుగా నిలవనుంది. ఈ విద్యుత్ ఉప కేంద్రం అందుబాటులోకి వస్తే ముసలిమడుగు గ్రామపంచాయతీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు అవకాశం కలుగుతుంది. వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత పటిష్టం కావడంతో పాటు, స్థానికంగా విద్యుత్ సమస్యలను తగ్గించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పన, రైతుల అవసరాల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ముసలిమడుగు గ్రామపంచాయతీలో రూ.2.50 కోట్లతో చేపట్టనున్న ఈ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం స్థానిక ప్రజలకు మెరుగైన విద్యుత్ సదుపాయాలు అందించడంలో కీలకంగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతిర్యాలకాలనీ చంద్రలబోడుగ్రామలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న
### మాజీ ఎమ్మెల్యే రేగాకాంతారావు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోని చింతిర్యాల కాలనీ చంద్రలబోడు గ్రామపంచాయతీలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇటీవల కాలంలో సీనియర్ నాయకుడు ఇర్పా రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపి సానుభూతి తెలియజేయడం జరిగింది. అనంతరం, చంద్రలబోడు గ్రామపంచాయతీలో ఊకే నాగరాజు తండ్రి ఊకే భద్రయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాని పరమర్శించి సానుభూతి, వ్యక్తం చేశారు. అలాగే మాజీ సర్పంచ్ పాయం భద్రయ్య మనమరాలు రిత్విక అన్నప్రాసన వేడుకలు పాల్గొని, చిన్నారిని రేగకాంతరావు ఆశీర్వదించారు. ఈ రెండు పంచాయతీలలో జరుగుతున్న బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఆడపడుచులకు కొంత నగదు సహాయం అందజేశారు. రాబోయే కాలంలో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి పంచాయతీని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి ప్రణాళికలు తయారు చేయమని తెలియజేశారు. ముఖ్యంగా ఆమెర్ద. చింతిర్యాల.చింతిర్యాల కాలనీ. చంద్రల బోడు గ్రామ పంచాయతీలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించడానికి ప్రణాళిక తయారు చేయాలని ఆయకట్ట రైతుల వివరాలు తెలుసుకొని సిద్ధంగా ఉంటే ఆమెర్ధ దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి రైతులకు నీళ్లు అందించే ప్రక్రియ ప్రారంభించేందుకు ప్రభుత్వంతో మాట్లాడదామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కోడి అమరేందర్ మద్రి మల్లారెడ్డి ఉప సర్పంచ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్ సర్పంచ్ కొరసా అలివేలు మాజీ సర్పంచులు పాయం భద్రయ్య కుంజా రామారావు బీఆర్ఎస్ నాయకులు మిట్టకంటి సురేందర్ రెడ్డి బొక్క శ్రీకాంత్ రెడ్డి తెల్లం రాముడు తెల్లం నాగార్జున వార్డు మెంబర్లు కోంద్రు సురేష్ కోంద్రు సాయమ్మ మంగమ్మ సకినాల శశి కుమార్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారిగడ్డ సంతోషిమాత ఆలయంలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
### 5వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు
### మహిళా భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం ఘనంగా కుంకుమార్చన





**చౌటుప్పల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని బంగారిగడ్డ కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ సంతోషిమాత దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా,భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ అమ్మవారిని ఒక విశిష్ట అలంకరణలో భక్తులకు దర్శనమిస్తుండగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గురువారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు, ఐశ్వర్యం,సౌభాగ్యం కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అలంకరణ సేవలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో బంగారిగడ్డ కాలనీకి చెందిన మహిళా మాతృమండలి సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలందరూ సంప్రదాయ దుస్తులలో, మంగళహారతులతో అమ్మవారికి కుంకుమార్చన చేసి,ఆలయ ప్రాంగణాన్ని భక్తిమయం చేశారు. లలితా సహస్రనామ పారాయణంతో ఆలయం మార్మోగింది. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా మాతృమండలి సభ్యులు చిక్క వెంకటమ్మ,శ్రీలత, పవిత్ర, మమత, ఉష్రశ్రీ, సోని, మాధవి, చందన తదితర మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ అధ్యక్షులు చిక్క నరసింహ,ప్రధాన కార్యదర్శి బాల్యం వెంకటాచలం, ఆలయ కమిటీ సభ్యులు మంచికంటి రమేష్,మహేశ్వరం సత్యంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజూ ఇదే విధంగా ప్రత్యేక పూజలు,అలంకరణలు ఉంటాయని,భక్తులందరూ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గానికి అభినందనలు కలిగిన ఎమ్మెల్యే
### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు



**చౌటుప్పల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన మున్సిపాలిటీ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:**

మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్,జనరల్ సెక్రెటరీలు ఇప్ప వెంకటేష్,ఎర్రగోని లింగస్వామి,ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు,బండమీది మల్లేష్,సయ్యద్ వాయుద్దీన్,చెరుకు లింగస్వామి,వర్కాల వెంకట్ కుమార్,సెక్రెటరీలు గుండెబోయిన మనిత ఐలయ్య యాదవ్,ఓసు శ్రీజా రాజు,మమ్మద్ ఫిరోజ్,మట్టుపల్లి యాదగిరి,మాదాని గోపాల్,బత్తుల రాజు,జక్కర్తి సుధా,పేరుపల్లి సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం,మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**ఆడపడుచులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ,తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల సౌందర్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. మహిళలతో మమేకమై పండుగ వేడుకల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు.లిపూల పండుగతో పులకించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు క్యాంపు కార్యాలయ ప్రాంగణానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. పూల పరిమళాలు, సంప్రదాయ బతుకమ్మ పాటలు, ఆడపడుచుల ఆటపాటలతో పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలందరూ సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని,తమ,సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను చాటిచెప్పారు. తరతరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ఎంతటి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందో ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి.లిమహిళల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ,లిబతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న విడదీయలేని సంబంధానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ, ప్రకృతి ప్రసాదించిన వనరుల పట్ల కృతజ్ఞతను చాటుకోవడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.ఇలాంటి పండుగలు సమాజంలో సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ పండుగల వైభవాన్ని కాపాడుకుంటూ, మన సంస్కృతీ సంప్రదాయాలను గర్వంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.ఆడపడుచుల సంక్షేమం, సంతోషమే సమాజ అభివృద్ధికి పునాది,మహిళలు కుటుంబానికి, సమాజానికి వెన్నెముకగా నిలుస్తారని, వారి సంతోషం, సంక్షేమం సమాజ అభివృద్ధిలో కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వంటి సాంస్కృతిక వేడుకలు మహిళలందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచడంతో పాటు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.పినపాక నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా బతుకమ్మ వేడుకలు,మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాల్లో ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు, ఆటపాటలు, రంగురంగుల పూల అలంకరణలతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. అందరూ కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో క్యాంపు కార్యాలయం పండుగ శోభను సంతరించుకుంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు ఆడపడుచుల్లో ఆనందాన్ని నింపాయి. పరస్పర ఆత్మీయతను పెంపొందిస్తూ, బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా సోదరీమణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను చెత్త బండిలోనే వేయాలి

**ఖాళీ ప్రదేశాల్లో వేస్తే జరిమానా 17వ వార్డులో చెత్త బుట్టలు,మొక్కల పంపిణీ**

**17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు**



**చౌటుప్పల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** చౌటుప్పల్ పురపాలక సంఘం17వ వార్డులో చెత్త బుట్టలు మరియు మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,పురపాలక సంఘం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల సహకారంతో 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు చెత్త బుట్టలు,మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా చెత్త బుట్టలలో వేసి,జమ చేసిన చెత్తను మీ ఇంటికి వచ్చే చెత్త బండిలోనే వేయాలని కోరారు.మన ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఇండ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో ప్లాస్టిక్ కవర్లలో చెత్త వేస్తే ప్రకృతికి హానికరమని,ప్లాస్టిక్ వల్ల భూమి కలుషితమై ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని హెచ్చరించారు.ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేస్తే మున్సిపల్ సిబ్బంది జరిమానా విధిస్తారని తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించి,వాతావరణ కాలుష్యం కాకుండా కాపాడుకోవాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలంటే చెట్లను నరకకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల సత్తయ్య, ఐఎన్టియూసి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,వెల్తూరి అంజయ్య,ఎండి జావీద్,వెంకట్ రెడ్డి,మెట్టు రామచంద్రారెడ్డి, కల్లెట్ల రాజు,వెల్తూరి రాజు,ఇమ్మడి ఈశ్వర్, కూరెల్ల మహేశ్వరచారి, ఎస్.కె ఉస్మాన్ ,తోటకూర లలిత, వీరమల్ల విజయ, మాదిరెడ్డి వాణి,కోట్ల విజయ,వెల్తూరు ఇందిరా,సుక్క జ్యోతి,కుమారి, ముత్యాల మహాలక్ష్మి,నీలిమా, వెల్తూరు విజయలక్ష్మి, మహిళా సంఘం ఆర్పి అంతటి అలివేలు,మున్సిపల్ సిబ్బంది హనుమాన్ ప్రసాద్,జవాన్ బోదుల నర్సింహా, రేణుకుమార్వార్డు ఆఫీసర్ కిరణ్,హమీద్ పాషా, శానిటేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

**ఏడవ రోజు సద్దుల బతుకమ్మ**





**యాదాద్రి భువనగిరి అక్టోబర్ 16 ( తొలివార్త ):జిల్లా ప్రతినిధి** గుండాల మండల కేంద్రంలో ఏడవ రోజు సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగ తొమ్మిదవ రోజు నిర్వహించడం ఆనవాయితీ కానీ గుండాల మండల కేంద్రంలో నాటినుండి నేటి వరకు ఏడవ రోజు సద్దుల బతుకమ్మనిర్వహించుకోవడం ఇక్కడి ఆడపడుచులకు ఆనవాయితీగా కొనసాగుతున్నది అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ సమీపంలో ఉన్న బతుకమ్మ బండపై అన్ని కుల సంఘాల దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించి చూడముచ్చటగా ఏర్పాటు చేశారు వేద పండితులు శ్రీనివాస్ శర్మ గౌరమ్మ పూజ నిర్వహించి బతుకమ్మ ను ప్రారంభించారు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి తీసుకోవచ్చు బతుకమ్మను భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు ఆడి పాడి గ్రామ సమీపంలో ఉన్న రామ సముద్రం చెరువులో గంగమ్మ ఒడిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా ఇక్కడ ఆడే బతుకమ్మ ఉత్సవాలకు జిల్లా మండలస్థాయి నాయకులు ఈ ప్రాంతంలో మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ హడావుడి గా కనిపించారు కుల సంఘాలు వివిధ పార్టీ నాయకులు ఫ్లెక్సీలు డీజే సౌండ్ తో ఈ ప్రాంతంలో మహిళలు ఎంతో ఉత్సాహంగా ఆడి పాడారు ఈ కార్యక్రమానికి సంబంధించినటువంటి ఏర్పాట్లు స్థానిక సర్పంచి అట్లాగే వారి పాలకవర్గం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు

## పాల్వాయిలో కనకదుర్గమ్మకు కుంకుమార్చన.. భక్తులకు అన్నదానం

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**గుర్రంపోడు, అక్టోబర్ 16 ( తొలివార్త ):** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నిమ్మగడ్డ సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళా భక్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఆలయంలో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో పాల్వాయి గ్రామ మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు, మూడో వార్డు సభ్యుడు కొండ్రపల్లి గిరి, గ్రామ ప్రముఖులు జోగు వెంకన్న, మామిళ్ల శీను, వెంకటాపురం బిక్షం, వెంకటాపురం సత్యనారాయణ, జోగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో శ్రీ ధనలక్ష్మి జ్యువెలరీ ఎ/సి మెగా షోరూమ్‌ను ప్రారంభించిన

**డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** పాల్వంచ పట్టణంలోని శాస్త్రి రోడ్ లో ప్రత్యేక హంగులతో నూతనంగా నిర్మించిన శ్రీ ధనలక్ష్మి జ్యాయలరి ఎ/సి మెగా షోరూమ్,ను డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. గత 18 సంవత్సరాలుగా భజన మందిరం రామాలయం ఎదురుగా నిర్వహిస్తున్న గోల్డ్ షాప్‌ను కొత్త హంగులతో నిర్మించి, శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అశ్వాపురం ఓం ఆది పరాశక్తి నారాయణ్ సిద్ధిని పీఠం వారిచే త్రీ శక్తి అమ్మవార్ల మంగళపూజ రథయాత్ర నిర్వహించారు.షోరూమ్ యజమాని ఎల్. రామ్‌కు శుభాకాంక్షలు, అభినందనలు కొత్వాల,తెలిపారు. వినియోగదారులకు మేలిమి బంగారం సరసమైన ధరలకు విక్రయించాలి --- కొత్వాల వినియోగదారులకు వెండి మేలిమి బంగారాన్ని, సరసమైన ధరలకు విక్రయించాలని కొత్వాల అన్నారు.జ్యాయలరి షోరూమ్ యజమాని ఎల్. రాముకు మంచి అనుభవం ఉందని అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, బూసి శ్రీను, బందిలి వెంకటనారాయణ, ఎన్.పి. నాయుడు, మల్లేష్ నాయుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టీడీపీలోకి భారీగా చేరికలు

**పార్టీ కండువా వేసి ఆహ్వానించిన మాండ్ర ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు**





**నందికొట్కూరు అక్టోబర్ 16 ( తొలివార్త ):** స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని టిడిపి నాయకులు, కార్యకర్తలకు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు వైసిపి కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జ్ గిరిశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్యలు తెలుగుదేశం పార్టీలోకి పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ గ్రామాల్లో, నందికొట్కూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి వైకాపా నేతలు చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల రామసుందర్ రెడ్డి, పెద్దిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, సాలె రాజు, పింజరి మూర్తుజావాలి, టైలర్ మద్దిలేటి, టి జి రాజు, కాటం వెంకటేశ్వర్లు, రామకృష్ణ యాదవ్, కురువ పెద్ద మద్దిలేటి, బోయ శేఖర్, ఎల్లాల గోపాల్, కమ్మరి రంగస్వామి, రాఘవేంద్ర నాయుడు, శ్రీహరి నాయుడు, అభి, అయ్యన్న, దేవభక్తుడు, దేవరాజు, తదితరులు పార్టీ లోకి చేరడం జరిగింది.

## చౌటుప్పల్ మండలం మల్కాపురం ఐటీ పార్కులో సిలిండర్ పేలుడు

**ఒకరు మృతి,ఇద్దరికి తీవ్ర గాయాలు**







**చౌటుప్పల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని ఐటీ పార్కులో గల ఆక్సినౌ మెడికల్ ఇండస్ట్రియల్ గ్యాసెస్ కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో సిలిండర్ పేలి ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కంపెనీలో డైలీ లేబర్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ కుమార్ (21)నివాసం దండు మల్కాపురం గ్రామం అక్కడికక్కడే మృతి చెందాడు.అదేవిధంగా అదే కంపెనీలో పనిచేస్తున్న దండు మైలారం గ్రామం,ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన మాథరి హరిప్రసాద్ (23),మరో యువకుడుతీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిఐ జి.మన్మథ కుమార్ తెలిపారు.

## ఘనంగా చండీ హోమం కార్యక్రమం

**అన్నదాన ప్రసాద వితరణ**

**షీలా వీరయ్య మల్లమ్మ దంపతులు..**



**సూర్యాపేట అక్టోబర్ 16 ( తొలివార్త ):నాగారం మండలం** మాచిరెడ్డిపల్లి గ్రామంలో కొలువు దీరిన దుర్గామాత అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించగా ఈ సంవత్సరం అమ్మవారి అనుగ్రహతో పంటలు బాగా పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు వేదమంత్రోచ్చరణాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ పూజతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం జరిగే అమ్మవారి వేడుకల్లో అందరూ సంతోషంగా జీవించే విధంగా అమ్మవారి కృప గ్రామ ప్రజల పైన ఉండాలని మొక్కులు జరిగింది ఎల్ ని నో ప్రభావం తొలగి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని అమ్మవారిని ప్రార్థించారుఈ కార్యక్రమంలోకుమారు మహేష్ శ్రీశైలం భద్రయ్య కృష్ణమూర్తి మల్లేష్ మహేష్ మున్నా గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తుర్కపల్లి, అక్టోబర్ 16 ( తొలివార్త ):**తుర్కపల్లి మండల కేంద్రంలో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ నిర్వాహకులు కూరెళ్ల కల్పన నాగరాజు మాట్లాడుతూ మన తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్ప వని అన్నారు. ప్రకృతిలో మన సంస్కృతి మమేకమై ఈ బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి ట్యుటోరియల్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఉల్లాసంగా పాల్గొన్నారు

## ఘనంగా చండీ హోమం



**తుర్కపల్లి, అక్టోబర్ 16 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో గత 12 సంవత్సరాలుగా శ్రీ దుర్గా భవాని సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారి సన్నిధిలో చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగల పవనీత బాలకృష్ణ ,ఉపసర్పంచ్ రాగుల లతా మహేష్, పురోహితుడు డాక్టర్ రాళ్ల బండి లంకేశ్వరాచార్యులు,నాయకులు జూపల్లి గౌరీనాథ్, పత్తేపురం మహేందర్ ,దాసరి శ్రీశైలం గ్రామస్తులు 19 మంది భవానీలు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ..



**నూతనకల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశపంగు మధు తండ్రి గురువయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు,ఎర్రపహాడ్ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు గాడుదుల అవిలయ్య అనారోగ్యానికి గురికావడంతో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, సర్పంచులు మాదాసు వెంకన్న, గాడుదుల లింగరాజు యాదవ్, కాస నరేందర్,గుగులోత్ కోట్యా నాయక్,చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,మహేశ్వరం మల్లికార్జున్,జటంగి సరిత కృష్ణ యాదవ్,గాజుల తిరుమలరావు,జక్కి పరమేష్ గౌడ్,నర్సింగ్ నాయక్, కప్పల రామ్మూర్తి,విద్యాసాగర్, విజయ్ కుమార్,రేసు వెంకటేశ్వర్లు,కనకటి మహేష్, కొచ్చర్ల బాబు,బిక్కి బుచ్చయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రం వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**నామినేషన్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు**

**బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ మణికంఠ**



**నందికొట్కూరు, అక్టోబర్ 16 ( తొలివార్త ):** నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జూపాడుబంగ్లా ఎస్ ఐ మల్లికార్జున హెచ్చరించారు. శుక్రవారం నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ ఎన్నికల మొదటి రోజు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ కేంద్రం వద్ద జూపాడుబంగ్లా ఎస్ ఐ మల్లికార్జున, బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ మణికంఠ లు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా ఇతరులు కార్యాలయ ఆవరణలోకి ప్రవేశించకుండా చర్యలు చేపట్టారు. కార్యాలయం ఎంట్రీ వద్ద బార్ కేడ్లు ఏర్పాటు చేసి అనుమతులు లేకుండా ఎవరు లోపలికి ప్రవేశించకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం సమీపంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ మల్లికార్జున హెచ్చరించారు..

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
శనివారం 17 - 10 - 2026

### శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**జ్ఞాన సరస్వతి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి**

**అక్షరాభ్యాసం,లలితా సహస్రనామ పారాయణం**





**చౌటుప్పల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ భవానీ నగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా దుర్గాదేవి "జ్ఞాన సరస్వతి"అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు.

**ప్రత్యేక కార్యక్రమాలు:**

మూలా నక్షత్రం సందర్భంగా ప్రముఖ పాత్రికేయులు సామిడి రాఘవరెడ్డి-అరుణ దంపతుల మనుమరాలికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ నిర్వహించారు.అదేవిధంగా దేవాలయంలో భావన ఋషి కళానికేతన్ మరియు మాతృమండలి సభ్యులు సంయుక్తంగా శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం మరియు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం పూజా కార్యక్రమాన్ని నిర్వాహకులుచింతల తిరుమలరెడ్డి-కరుణ దంపతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,వర్కాల రవి గౌడ్,ఆవుల యేసు యాదవ్,దాడి యశ్వంత్ రెడ్డి,గుగులోతు అరుణ శంకర్ నాయక్,దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,భజన మండలి సభ్యులు బడుగు బాలరాజు,పోలోజు రాజు చారి,గోశిక బాలకృష్ణ,పోలోజు వెంకటాచారి,సీత తిరుమలేష్,బడుగు సావిత్రమ్మ,తడక సురేఖ,కోణం వినోద,సూరపల్లి లలిత,కొసనం రామిరెడ్డి-అనురాధ దంపతులు,ఉప్పల దీపిక,నిమ్మల అండాలు,మామిడి వెంకటమ్మ,బొబ్బిళ్ళ సామ్రాట్,మార సంగమేశ్వర్,కందగట్ల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

### మారెళ్ళ పాడు ప్రాజెక్టు ద్వారా తుమ్మల చెరువుకు నీళ్లు నత్త నడకన

**మండల సిపిఎం పార్టీ నాయకులు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** అశ్వాపురం సీపీయం మండల కమిటీ సమావేశం శుక్రవారం రామచంద్ర పురం లో జరిగింది. బద్దం శంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో వివిధ గ్రామ పంచాయితీలలో అమరులైన సీపీయం నాయకులకు సంతాపం తెలిపారు. అనంతరం ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు, పోరాట ప్రణాళికలు రచించారు.అనంతరం విలేకరులతో తో సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేపాకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ మారెళ్ల పాడు ప్రాజెక్టు ద్వారా తుమ్మల చెరువు కు నీళ్లు నత్త నడకన వస్తున్నాయని, ఆలా అయితే చెరువు ఎప్పుడు నిండుతుందని.. చెరువు త్వరగా నిండేంత వరకు రైతాంగాన్ని సమీకరించి పోరాటం చేసి అధికారులపై వత్తిడి తెస్తామన్నారు. అదే విదంగా రైట్ కెనాల్ పనులు కూడ వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి దినం ప్రజా సమస్యలపై నిస్పక్ష వార్తలు అందించే తొలి వార్త పేపర్,ను,రాజకీయాలకతీతంగా,అందరు,ఆదరించాలన్నారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం గా ఉండాలని,ఆయన,సూచించారు. కార్యక్రమం లో సీపీయం నాయకులు గద్దల శ్రీనివాస్, పాయం నర్సింహా రావు, పినికేశి సుధాకర్ రెడ్డి, దండి రాములు, పగడాల అశోక్ రెడ్డి, బద్దం శంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 16 ( తొలివార్త ):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్, ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.లబ్ధిదారుల వివరాలు:1. షేక్ జానిమియా -- 23,000/- 2.దాస్యం బిక్షం -- 16,000/- 3 వి. సత్యం వరలక్ష్మి --13,000/- 4 రాచకొండ వెంకటలక్ష్మి -- 28,000/- 5 కటిబోయిన భద్రయ్య --20,000/- 6సున్నం పూజిత --47,000/-7. బోగాల రామ్ 35,000/-మొత్తం ఆర్థిక సహాయం: 1,82,000/-ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పాటునందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొంపల్లి ఎన్‌సీఎల్‌లో నవరాత్రి ఉత్సవాల్లో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 16 ( తొలివార్త ): ప్రతి నిధి.** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొంపల్లి డివిజన్ పరిధిలోని ఎన్ సి ఎల్ లో రవిచంద్ర శర్మ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందం, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భరతనాట్యంతో పాటు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులను అభినందించడంతో పాటు, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న రవిచంద్ర శర్మ స్వామిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పండితులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నరేందర్ రెడ్డి, రాజు తదితరులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సార్ నాయక్ నగర్ లో పర్యటించిన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్....

**కొంపల్లిడిప్యూటీ కమిషనర్.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 16 ( తొలివార్త ):ప్రతి నిధి** బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ కి వినతి పత్రంశ్రీయుత గౌరవనీయులైన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కి కుత్బుల్లాపూర్ ర్యా ఉమ్మడి 130సుభాష్ నగర్ డివిజన్ లో సరైన స్థాయిలోశానిటేషన్ లేకపోవడం వల్ల అజమహస్తి లేక కాలనీలో వాసనతో కంపు కొడుతున్నయి. విషయంసానిటేషన్డిపార్మెంట్ ప్రక్షాళన కొరకు ఎస్సార్ నాయక్ నగర్ లలో పారిశుద్ధ్యం పనులకు సంబంధించి గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసాం ఎప్పుడుఫిర్యాదు చేసిన కొంపల్లి కమిషనర్ వెంటనే వచ్చి అక్కడున్న సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు.ఫిర్యాదు చేయగానే కమిషనర్ స్పందిస్తున్నారు కానీ శానిటేషన్ డిపార్మెంట్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ప్రతిసారి కమిషనర్ లావణ్య కి ఫిర్యాదు చేయాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి. యొక్క సుభాష్ నగర్ డివిజన్లో శానిటేషన్ డిపార్మెంట్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.నూతన రోడ్ల నిర్మాణం కోసం.ఎస్సార్ నాయక్ నగర్ లో రోడ్లు వేసి చాలా కాలం అయింది కొన్ని రోడ్లు ఎన్నిసార్లు రిపేర్ చేసినా అవి గుంతలు పడుతూనే ఉన్నాయి కావున కింద మెన్షన్ చేసిన ఇంటి నెంబర్లు కి సంబంధించిన రోడ్లన్నీ కూడా కొత్తవి వేయవలసినదిగా కోరుచున్నాము.గతంలో కూడా సిఎంసి కమిషనర్ వచ్చిన నేపథ్యంలో ఈ ప్రపోజల్స్ కూడా ఇచ్చాము.నిలిచిపోయిన ఇండోర్ స్టేడియంలో మళ్ళీ పునరుద్దించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది . గతంలో ప్రారంభమైన స్టేడియం టెండర్లు వెయ్యక ఆగిపోయిన స్టేడియంలో ప్రారంభమయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ సమర్పించడం జరిగింది. గతంలో ఆగిపోయిన జిమ్ ను కూడా వెంటనే ప్రారంభించి ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగింది. ఎస్సార్ నాయక్ నగర్ లో శానిటేషన్ సరిగా జరిగేటట్టు అలాగే సూపర్వైజర్లు కూడా మార్చి నూతన సూపర్వైజర్లను నియమించాలని కాలనీ పరిశుభ్రతకు కృషి చేయాలని కోరుచున్నాము. శానిటేషన్ డిపార్మెంట్ పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోరుకుంటున్నాం. దయచేసి దీనిపై దృష్టి పెట్టాలని కోరుచున్నాము.అలాగే ఇండస్ట్రియల్ ఏరియా ఆనుకుని ఉన్న జిహెచ్ఎంసి పార్కును కూడా డెవలప్ చేయాలని జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ ని తీసుకువెళ్లి ఇక్కడ కూడా తగిన ఏర్పాట్లు చేయాలని వారిని కోరడం జరిగింది. అలాగే ఎంటమాలజీ ఈ సంబంధించి సరైన సిబ్బంది లేక మొన్నటిదాకా ఎన్నికల ఎస్ ఐ ఆర్ పేరుతో ఎంటమాలజీ పనులు ప్రారంభం కాలేదు ఈ యొక్క కాలనీలలో దోమలు తీవ్రంగా పెరిగిపోయాయి. దీనితో ఇక్కడ ఉన్న ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ఆస్పత్రిలో పాలయ్యే అవకాశం ఉంది కాబట్టి దయచేసి తమరు ప్రత్యేక చొరవ తీసుకుని ఎంటమాలిన సిబ్బందినిపెంచి ఫాగింగ్ మరియుస్ప్రేచేయించవలసి నదిగాకోరుచున్నాము. అలాగే గతంలో సిఎంసి కమిషనర్ సృజన ఐఏఎస్ కి పలు సమస్యలపై పార్క్ డెవలప్మెంట్పై మేము ఇచ్చిన వినతులపై దాదాపుగా 80 లక్షల పైన శాంక్షన్ చేసినందుకు కాలనీవాసు తరపున గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరు వెంకట శేషా చారి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పగా త్వరగా ప్రారంభించాలని డిఈ ని ఆదేశించారు. పైన ఇచ్చిన లెటర్ పై స్పందిస్తూ నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుని రాబోవు రోజుల్లో ఇప్పుడు ఇచ్చిన వినతిపత్రాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కుత్బుల్లాపూర్ జోనల్ పింకేష్ కుమార్ , డిప్యూటీ కమిషనర్ లావణ్య.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు శ్యామ్ , భాస్కర్ రెడ్డి,సోమేశ్వరరావు, కిషోర్, కనకరత్నం చారి, బాబు గౌడ్, ఆర్ సి నాయక్, పొన్నాడ శ్రీనివాస్, వల్లూరు ప్రసాద్ రామ సేవకులు చైతన్య, ప్రవీణ్, మరియు గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు. ఆలూరి వెంకట శేషాచారి ఎస్ ఆర్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ గుబ్బల లక్ష్మీనారాయణ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు

# నిజాంపేట్ కనకదుర్గ ఆలయంలో కనుల విందుగా దసరా వేడుకలు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 16 ( తొలివార్త ):ప్రతి నిధి.** నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ గ్రామంలో వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో దేవీ నవరాత్రులు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం పంతులు వేద ప్రవచనాల మధ్య ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మూలా నక్షత్రం రోజున అమ్మవారిని రాజమాతంగి అవతారంలో దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్యం పంతులుగారు వారికి అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేసి వారిని ఆశీర్వదించారు. మూలా నక్షత్రం శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని తమ పిల్లలకు విద్యాభ్యాసం, కుంకుమార్చనలు చేశారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారు మూలా నక్షత్రం రోజున రాజమాతంగి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారని ఈరోజు అమ్మవారిని దర్శించుకుంటే తమ పిల్లలకు మంచి విద్య ఉద్యోగాలతో ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. సత్యం పంతులు మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో ముఖ్యమైనది మూలా నక్షత్రం అని ఆ నక్షత్రం శుక్రవారం రావడంతో అమ్మవారు రాజమాతంగి అవతారంలో దర్శనమిస్తుండడంతో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. మూలా నక్షత్రం రోజున బాల, బాలిక చిన్న పిల్లలకు విద్యాభ్యాసం చేపిస్తే వారికి మంచి విద్య, ఉద్యోగం రాజకీయంగా ఉన్నత స్థాయికి వెళ్తారని తెలపారు. ఈరోజు ఆలయంలో బాల బాలి,కలకు చిన్న పిల్లలకు విద్యాభ్యాసం అర్చకులచే చేయించామని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ పిల్లలకు విద్యాభ్యాసం చేయించుకున్నారని తెలిపారు. ఆలయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో అన్ని వసతులను సమకూర్చారన్నారు. ఈరోజు జరిగిన అన్న వితరణ మహోత్సవ కార్యక్రమానికి రాధాకృష్ణమూర్తి, లక్ష్మీ దంపతుల సహకరించారన్నారు. ప్రతిరోజు ఆలయ ఆవరణలో అన్న వితరణ కార్యక్రమం చేపడుతున్నామని ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ కార్యక్రమానికి సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరన్నారు. సాయంత్రం సమయంలో అమ్మవారి ఉత్సవాల లో భాగంగా గురువారం సాయంత్రం నిర్వహించిన లక్ష్మి దేవి ఉత్సవ ఊరేగింపుకు, శుక్రవారం రోజు సరస్వతి అమ్మవారి ఉత్సవాలకు శ్రీనివాసరాజు సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.

# కేర్ నర్సింగ్ కాలేజీ నరకయాతన అనుభవిస్తున్న విద్యార్థులు

**యాజమాన్యం తీరుపై ఆగ్రహ జ్వాలలు!**

**డైరెక్టర్లు సాంబిరెడ్డి, సునీతారెడ్డి, లౌకిక్‌రెడ్డి వైఖరిపై తీవ్ర నిరసన**

**విద్యార్థుల హక్కుల పోరాటాన్ని తప్పుదోవ పట్టించే కుట్ర..!**

**నిరంతరం విద్యార్థుల పక్షాన ఎన్.ఎస్.యు.ఐ.**





**ఎల్బీనగర్ అక్టోబర్ 16 ( తొలివార్త ):** మన్సూరాబాద్‌లోని కేర్ నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ల అక్రమాలు, ఏకపక్ష వైఖరికి నిరసనగా ఎన్ఎస్‌యూఐ (చీూఖ×) విద్యార్థి నాయకులు చేపట్టిన న్యాయమైన పోరాటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైన కాలేజీ యాజమాన్యం.. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే విద్యార్థి నాయకులపై తప్పుడు కేసులు బనాయించే కుట్రకు దిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలేజీ డైరెక్టర్లు సాంబి రెడ్డి, సునీతా రెడ్డి, మరియు వారి తనయుడు లౌకిక్ రెడ్డిల ఏకపక్ష ధోరణి, విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై చాలాకాలంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కాలేజీలో కనీస సదుపాయాలు కల్పించకపోవడం, ఫీజుల పేరుతో వేధింపులకు గురిచేస్తుండటంతో విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఎన్ఎస్‌యూఐ నాయకులు సి. రంజిత్ కుమార్, సి. చైతన్య, బి. జయరాం, వి. భవానీశంకర్, కె. ప్రమోద్ రెడ్డిలు శాంతియుతంగా యాజమాన్యాన్ని నిలదీసేందుకు వెళ్లారు. అయితే తమ అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతో రంజిత్ కుమార్ బృందంతో డైరెక్టర్లు

**తీవ్ర నిర్లక్ష్యంగా ప్రవర్తించినట్లు తెలిసింది.**

విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తూ, వారి హక్కులను కాలరాస్తున్న సాంబి రెడ్డి, సునీతా రెడ్డి, లౌకిక్ రెడ్డిల తీరును నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ నాయకులు 'జై ఎన్ఎస్‌యూఐ' అంటూ నినాదాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు. అయితే, కాలేజీలో జరిగిన చిన్నపాటి ఘర్షణను పెద్దదిగా చూపిస్తూ, విద్యార్థి నాయకులపై కేసులు నమోదు చేయించడం యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు అద్దం పడుతోందని తోటి విద్యార్థులు మండిపడుతున్నారు. విద్యార్థుల సమస్యలను పక్కదారి పట్టించేందుకు యత్నిస్తున్న కేర్ కాలేజ్ డైరెక్టర్ల తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి, విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### బిఆర్ఎస్ నాయకుడు గోపి రెడ్డికి

## ఆసుపత్రిలో కొనసాగుతున్న వైద్య చికిత్స



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** అశ్వాపురం మండల మాజీ జెడ్పిటిసి సూది రెడ్డి సులక్షణారెడ్డి భర్త బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, అస్వస్థకు గురవడంతో, ఆయనకు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. ప్రముఖ గ్యాస్ట్రోఎంట రాలజిస్ట్, ఏఐజీ ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి స్వయంగా దగ్గరుండి ఆయనకు అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా, గోపాల కృష్ణారెడ్డితో, ఆస్పత్రి వైద్యులు కొద్దిసేపు మాట్లాడి, అధైర్యపడ వద్దని ధైర్యం చెబుతూ. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం సూది రెడ్డి గోపిరెడ్డి ఆరోగ్యం నిలకడగనే ఉందని వైద్యులు తెలిపారు.

### రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## యువకుడికి తీవ్ర గాయాలు ఆస్పటల్ కి తరలింపు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 16 ( తొలివార్త ):** అశ్వాపురం మండలంలోని ఆనందపురం గ్రామానికి చెందిన తంగేళ్ళ జస్వంత్ 21, బంధువుల ఇంటికి వచ్చి వెళుతుండగా, తుమ్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని గల భీమవరం, రామవరం గ్రామాల మధ్యలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది యువకుడికి తీవ్ర గాయాలతో పడి ఉండటంతో స్థానిక గ్రామస్తులు చూచి వెంటనే 108 వాహనానికి సమాచారం అందించి తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్న యువకుడ్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించినారు.ద

### అశ్విని ట్వీట్‌కు కేటీఆర్ స్పందన..

## పోచంపల్లిలో ఎండుతున్న పంటల పరిశీలన

**కేటీఆర్ ఆదేశాలతో గ్రామాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**



**గుర్రంపోడు, అక్టోబర్ 16 ( తొలివార్త ):** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామంలో సాగునీటి కొరతతో ఎండిపోతున్న పంటల సమస్యను బైరు అశ్విని అనే విద్యార్థిని సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కేటీఆర్, పరిస్థితిని పరిశీలించాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌ను ఆదేశించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు పోచంపల్లికి చేరుకున్న నోముల భగత్ ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి, అశ్వినితో పాటు స్థానిక రైతులను కలిసి సాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే పోచంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని, గ్రామంలో సాగునీటి ఇబ్బందులు తొలగించేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ్, సర్పంచులు అందుగుల శ్రీనయ్య, సాల్వది నగేష్, సింగం బాలకృష్ణ, జక్కల స్వప్న భాస్కర్‌తో పాటు పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి..

**మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..**



**నూతనకల్, అక్టోబర్ 16 ( తొలివార్త ):** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందింప చేయడంతో పాటు శరీర దారుడ్యానికి దోహదపడతాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎస్సై నాగరాజు, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,నాయకులు కాపా రవికుమార్,రాజ బహదూర్ రెడ్డి,క్రీడల నిర్వహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com
శనివారం 17 -10 - 2026

# పని షురూ చేసిన 'బాహుబలి మోటార్లు'

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రారంభమైన ఎత్తిపోతలు




పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. నార్లాపూర్ జలాశయంలో నీరు నిల్వ చేసుకునేలా ఇటీవలే మంత్రి జూపల్లి 2 బాహుబలి మోటర్లను ఆన్ చేశారు. మిగిలిన పనులనూ డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.పక్కనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నా పాలమూరు జిల్లా దాహం మాత్రం తీర్చలేకపోయింది. తుంగభద్ర నది కాస్త తొంగి చూసినా సాగునీటికి కొంతైనా సాయం అందించలేకపోయింది. దిండి, భీమా నదులు ఎన్నున్నా పాలమూరు జిల్లా గొంతు తడపలేకపోయాయి. దశాబ్దాలుగా కరవుతో కొట్టుమిట్టాడుతున్న జిల్లాపై 'పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం' కరుణించింది. ప్రాజెక్టులో 2 బాహుబలి మోటార్లను ప్రారంభించి అటు తాగు నీరు, ఇటు సాగునీరు అందిస్తోన్న ప్రభుత్వం, మిగతా పనిని శరవేగంగా పూర్తి చేయడానికి సన్నద్ధమయ్యింది.

### ఒక్కో పంపు రోజు పావు టీఎంసీ ఎత్తిపోయగలవు

పక్కనే కృష్ణా నదీ పారుతున్నా సరైన ప్రాజెక్టులు లేక ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలు ఏళ్లుగా ఇబ్బందులు పడ్డాయి. ఈ ప్రాంతాలకు నీరందించేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ఎట్టకేలకు 2 బాహుబలి మోటార్లను ఆన్ చేసి నీటి ఎత్తిపోతలను ప్రభుత్వం ప్రారంభించింది. శ్రీశైలంలో నీటి మట్టం తగ్గుతుండటంతో నార్లాపూర్ రిజర్వాయర్‌లో నీటిని నింపి పెట్టుకునేలా మంత్రి జూపల్లి బాహుబలి మోటార్లను ఆన్ చేశారు. ఇందులో 145 మెగావాట్ల బాహుబలి పంపులను వినియోగి స్తుండగా, ఒక్కోటి రోజుకు పావు టీఎంసీ నీటిని ఎత్తిపోయగలదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులోని 2 బాహుబలి మోటార్లతో మిషన్ భగీరథకు నీటి సరఫరా చేస్తూ త్వరలోనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మోటార్లను పునరుద్ధరిస్తామని ప్రాజెక్ట్ చీఫ్ ఇంజినీర్ పార్థసారథి తెలిపారు. వట్టెం రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువకు 3 కిలోమీటర్ల పొడవైన లింక్ కెనాల్ నిర్మించి కల్వకుర్తి ప్రాంత రైతులకు నీరందించేలా సన్నాహకాలు సాగుతున్నా యని వెల్లడించారు."ప్రస్తుతం నార్లాపూర్‌లో 3.85 టీఎంసీల నీరుంది. మొత్తంగా 6 టీఎంసీలను నిల్వ చేసుకునేలా నీటిని ఎత్తిపోస్తున్నాం. ఇందులో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యుత్ శాఖ అధికారులతో అనుమతి తీసుకొని 5 రోజులపాటు బాహుబలి మోటార్లు నడిచేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం 2 టీఎంసీలు ఎత్తిపోయాలని నిర్ణయించాం. అప్పుడప్పుడు నీటి నిల్వ తగ్గిపోయినప్పుడు కూడా పంపులను వినియోగించాలని చూస్తున్నాం" పార్థసారథి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సీఈ

### కేఎల్ఐ మోటార్ల మరమ్మతుకు చర్యలు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్యాకేజీ-3లో పెండింగ్ పనుల వల్లే దాదాపు 50, 60 టీఎంసీల నీటి నిల్వకు అవకాశం లేకుండా పోయింది. ఈ ప్యాకేజీలో 8 కిలోమీటర్ల కెనాల్ పూర్తి చేస్తే నార్లపూర్ నుంచి ఏదుల, వట్టెం, కరివెన వరకు నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉండేది. డిసెంబర్ వరకు పనులు పూర్తి చేయాలన్న సీఎం ఆదేశంతో ప్యాకేజీ-3 పనులు కొలిక్కి తెస్తున్నట్లు వివరించారు. మరోవైపు మిషన్ భగీరథ కోసం మహాత్మగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతలలోని మోటార్లను విరామం లేకుండా నడిపించాల్సి వస్తోంది.కేఎల్ఐలో మొత్తం 5 మోటార్లుండగా ప్రస్తుతం 3 మాత్రమే నడుస్తున్నాయి. నార్లపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి నీటిని తీసుకునేందుకు అవకాశం రావడంతో కేఎల్ఐ మోటార్లను ఆఫ్ చేసి మరమ్మతు చేస్తామని చెబుతున్నారు."ప్యాకేజీ-3 ద్వారా 8 కిలోమీటర్ల కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ప్రస్తుతం ఆ పనులు వేగంగా సాగుతున్నాయి. అలాగే ఇన్నాళ్లు కేఎల్ఐ ప్రాజెక్టులో 2 మోటార్లు పనిచేయకున్నా మిషన్ భగీరథకు నీరు సరఫరా చేస్తుండటం వల్ల మిగితా మోటార్లను ఆఫ్ చేయడానికి వీలు ఉండేది కాదు. కానీ ఇప్పుడు పీఆర్ఎల్ఐ పంపులతో మిషన్ భగీరథను కొనసాగిస్తుండటంతో కేఎల్ఐ మోటార్లను రిపేర్ చేసుకునే అవకాశం వచ్చింది" - పార్థసారథి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సీఈ మొత్తంగా పాలమూరు-రంగారెడ్డిలో డిస్ట్రిబ్యూటరీలు, కెనాల్ల పనులు కానప్పటికీ రిజర్వాయర్లలో నీటిని ఎత్తిపోసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు వివరిస్తున్నారు.

# మూలా నక్షత్ర వేళ ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తజనం పకడ్బందీ ఏర్పాట్లు

మూలా నక్షత్ర దర్శనానికి అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 2.5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. నేడు అమ్మవారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల్లో భాగంగా అత్యంత కీలకమైన మూలా నక్షత్ర దర్శనానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సుమారు 2.5 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలను పటిష్ఠం చేశారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ అన్ని క్యూలైన్లలో ఉచిత దర్శనానికి అనుమతిస్తున్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో మినహా మిగతా సమయాల్లో సాధారణ భక్తులకే పెద్దపీట వేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ, దేవాదాయ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు.అర్ధరాత్రి నుంచే దర్శనాలు: ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ ఆరోరోజు దుర్గమ్మ మూలా నక్షత్రం రోజున సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా అర్ధరాత్రి 12.49 గంటలకు అమ్మవారి దర్శనాలు ప్రారంభమయ్యాయి. తొలుత దుర్గగుడి ఈవో, ఛైర్మన్, పోలీసు కమిషనర్ సహా పలువురు ఉన్నతాధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సామాన్య భక్తులకు దర్శనానికి అనుమతించారు. స్వర్ణ వీణాధారిణి సరస్వతీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. రికార్డు స్థాయిలో 22 గంటల పాటు దర్శనం కల్పించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రద్దీ నేపథ్యంలో అన్ని రకాల వీవీఐపీ, సిఫార్సు దర్శనాలను రద్దు చేశారు. ప్రొటోకాల్ వాహనాల రాకపోకలపైనా ఆంక్షలు విధించారు.4,400 మంది పోలీసులతో బందోబస్తు: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కొండపైకి వచ్చే మార్గాలు, క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు. మొత్తం 4,400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వర్షం కురిస్తే భక్తులను తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేశారు. కొండచరియల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ప్రత్యేక సాంకేతిక బృందాలను అందుబాటులో ఉంచారు.సాయంత్రం సీఎం పట్టువస్త్రాల సమర్పణ: రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 4 నుంచి 4.30 గంటల మధ్య ఈ కార్యక్రమం జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు. సీఎం పర్యటన దృష్ట్యా ముఖ్యమంత్రి



భద్రతా సిబ్బంది ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.క్యూలైన్లలో సాఫీగా దర్శనాలు: మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద కొత్త క్యూ కాంప్లెక్స్ విధానాన్ని అమలు చేశారు. దీంతో క్యూలైన్లలో తోపులాటలు లేకుండా భక్తుల రాకపోకలు సాగుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ విడతలవారీగా భక్తులను అనుమతిస్తున్నారు. దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతోందని, ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నామినేషన్ల దాఖలులో అవరోధాలు ఎదురైతే ఎన్నికల అధికారులను ఆశ్రయించండి: హైకోర్టు




స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో అవరోధాలు ఏర్పడినప్పుడు ఎన్నికల అధికారులను ఆశ్రయించవచ్చని అభ్యర్థులకు హైకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో అవరోధాలు ఏర్పడినప్పుడు ఎన్నికల అధికారులను ఆశ్రయించవచ్చని అభ్యర్థులకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అభ్యర్థుల వినతులపై నామినేషన్ల గడువు ముగిసేలోపు తగిన ఉత్తర్వులు జారీచేయాలని అధికారులకు సూచించింది. న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా నామినేషన్ల దాఖలుకు సాధారణ నామినేషన్ కేంద్రాలకు అదనంగా ఆయా జిల్లాల ఎన్నికల అధికారుల వద్ద ఒక్కో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలంటూ వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేశారు. బుధవారం జరిగిన విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్, రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఈసీ) తరఫున న్యాయవాది ఎన్.అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఎవరికైనా అవరోధం కలిగితే సంబంధిత ఎన్నికల అధికారిని ఆశ్రయించవచ్చని చెప్పారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక నామినేషన్ కేంద్రం ఏర్పాటుకు నిబంధనలు అనుమతించబోవన్నారు. బుధవారం ఈ వ్యాజ్యంపై వాదనలు ముగిశాయి. న్యాయమూర్తి గురువారం తీర్పు వెలువరించారు.కేసుల వివరాలు ఇచ్చేలా ఆదేశించండి : ఎన్నికల బరిలో నిలవాలనుకునే అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు రాష్ట్రవ్యాప్తంగా వారిపై నమోదైన కేసుల వివరాలను వెంటనే ఇచ్చేలా పోలీసులు, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి గురువారం హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫు న్యాయవాది ఈ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. నేడు(శుక్రవారం) విచారణ జరుపుతామని న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత తెలిపారు.నామినేషన్ల దాఖలు వ్యవధిని పెంచాలని వ్యాజ్యం : నామినేషన్ల దాఖలు వ్యవధిని ఆరు రోజులకు పెంచేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన పార్టీ(బీసీవైపీ) అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. అభ్యర్థులకు సకాలంలో నో డ్యూస్, కుల ధ్రువపత్రాలు జారీచేసేలా అధికారులు, ఎస్ఈసీని ఆదేశించాలని కోరారు. గురువారం కోర్టు ప్రారంభం కాగానే పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేశ్‌చంద్ర స్పందిస్తూ ఈ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి స్పందిస్తూ నేడు(శుక్రవారం) విచారణ జరుపుతా మన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ : మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున్ స్పష్టం చేశారు. సాధారణ, వ్యయ పరిశీలకులను నియమించి, వారికి అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. సాంకేతికత ద్వారా ఓటర్లు జాబితాల్లో తమ పేరు చూసుకునే వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. తొలిసారి ఓటు వేసేందుకు అవకాశం వచ్చిన యువత తప్పనిసరిగా ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై కావాలని కోరారు.

# రాష్ట్రంలో పురపోరుకు నామినేషన్ల ఘట్టం 3 రోజులపాటు స్వీకరణ

రాష్ట్రంలో 100 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో 100 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో నేడు(శుక్రవారం) ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు వేసేందుకు అనుమతిస్తారు. మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్థానాలకు, 3,942 కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు కలిపి మొత్తం 5,485 కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు.రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్, కమిషనర్ సంపత్‌కుమార్‌లు గురువారం పుర కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏర్పాట్ల విషయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ జోరు పెంచింది. ఎన్నికలు జరుగుతున్న 28 జిల్లాలకు ఐఏఎస్ అధికారులను పరిశీలకులుగా నియమించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్‌చంద్ర పునేఠా పరిశీలకులతో గురువారం సమావేశమయ్యారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎస్ఈసీ ఆదేశించారు.బ్యాలట్ పత్రంలో నోటా గుర్తు : రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపుపొందిన పార్టీలతో పాటు రిజిస్టరైన పార్టీలకు స్థానిక ఎన్నికల్లో గుర్తుల కేటాయింపుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అదేవిధంగా మేయర్, వార్డు సభ్యులకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు గతంలో జారీ చేసిన గుర్తులే అమలులో ఉంటాయని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. బ్యాలట్ పత్రంలో నోటా గుర్తు చేర్చారు.అన్నింటినీ సిద్ధం చేసుకుంటూ : టికెట్ ఖరారైన వారితో పాటు ఇంకా స్పష్టత రాని ఆశావహులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. చివరి నిమిషంలో అధిష్ఠానం కరుణిస్తే క్షణం ఆలస్యం చేయకుండా నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సెంటిమెంట్లు తెరపైకి వచ్చాయి. స్మరణార్థం స్థానిక ప్రముఖ దేవాలయాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. కొందరు తమ ఇష్టదైవాలను దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి నామినేషన్ పత్రాలపై సంతకాలకు సిద్ధమవుతున్నారు. మరికొందరు కుటుంబ సభ్యుల సమక్షంలో సెంటిమెంట్ రంగుల దుస్తులు ధరించి నామినేషన్ కేంద్రాల బాట



పట్టేందుకు సన్నద్ధమవుతున్నారు.పత్రాల వేటలో పరుగులు : అభ్యర్థిత్వాలపై ఒకవైపు ఉత్కంఠ కొనసాగుతుంటే మరోవైపు 'నో డ్యూస్' సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నామినేషన్ సెట్లు సిద్ధం చేసుకోవడం అభ్యర్థులకు కత్తి మీద సాములా మారింది. వ్యవధి తక్కువగా ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధ్రువ పత్రాలు సమకూర్చుకునేందుకు పరుగులు పెడుతున్నారు.మూడు రోజులు ఎలా ఉంటాయో : మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతుంటే క్షేత్రస్థాయిలో అభ్యర్థులు మాత్రం ముహూర్తాలు, సెంటిమెంట్ల నడుమ ఉత్కంఠ పోరును ఎదుర్కొంటున్నారు. రానున్న మూడు రోజులు పురపాలక రాజకీయంలో ఎలాంటి అనూహ్య పరిణామాలకు తెరలేపుతాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అది స్వీటు కాదు విషం! టన్నుల్లో కల్తీ కోవా, మిఠాయిలు స్వాధీనం



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో స్వీట్, డెయిరీ తయారీ కేంద్రాలపై టీజీ సేఫ్ కొరడా ఝులిపించింది. సుమారు రూ.3.78 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలతో పాటు లైసెన్స్ లేకుండానే నిర్వహిస్తున్న డెయిరీ యూనిట్లను గుర్తించింది. ఆహారం జీవకోటికి ప్రాణాధారం. అదిప్పుడు స్వార్థపరుల చేతుల్లో విషంగా మారుతోంది. కల్తీ లేని నాణ్యమైన ఆహారం దొరకడం కష్టతరంగా మారింది. పాలు, నూనెలు, మసాలాలు, పండ్లు ఎక్కడ చూసినా ప్రతీది కల్తీమయమవుతోంది. పండుగల సమయాన్ని అదనుగా చేసుకొని మనం ఎంతో ఇష్టంగా తినే స్వీట్లు, పాల పదార్థాలను విషంగా మారుస్తున్నారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్లపై టీజీ సేఫ్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు.

### టీజీ సేఫ్ దాడులు చేపట్టిన ప్రాంతాలు

పండుగ సమయాన్ని ఆసరాగా చేసుకొని కల్తీరాయుళ్లు రెచ్చిపోతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పలు స్వీట్లు, కోవా తయారీ కేంద్రాల్లో కల్తీ జరుగుతుందనే పక్కా సమాచారంతో టీజీ సేఫ్ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన 7 ప్రత్యేక బృందాలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఏకకాలంలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. జీడిమెట్లలోని భాగ్యలక్ష్మి స్వీట్స్ అండ్ బర్ఫీ, బాలాజీ మ్యాజిక్ మిఠాయి, యశోద డెయిరీలో సోదాలు నిర్వహించారు.అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాలలోని మధుర డెయిరీ ప్రొడక్ట్స్, జల్‌పల్లిలోని దేశీ డెయిరీ స్వీట్స్, పీర్జాధిగూడలోని జగన్నాథ్ మిల్క్ డెయిరీ, షాలిబండలోని బేల ప్రాంతానికి చెందిన శంకర్‌యాదవ్ కోవా అండ్ పనీర్ వ్యాపార కేంద్రాలపై అధికారులు దాడులు చేశారు. ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి బస్సుల్లో తరలిస్తున్న 3.6 టన్నుల కోవాను అధికారులు సీజ్ చేశారు.

# తెలంగాణలో ఏసీబీ వల..
# లంచం తీసుకుంటున్న ముగ్గురు అధికారుల అరెస్ట్



తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, ముగ్గురు ప్రభుత్వ అధికారులను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ శాఖలో ఇద్దరు, హైదరాబాద్ విద్యుత్ శాఖలో ఒకరు ఏసీబీ వలకు చిక్కారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండల డిప్యూటీ తహసీల్దార్ అమనగంటి సందీప్ కుమార్ రెడ్డి, వీఆర్వో నన్నూరి విజయ్ కుమార్ రెడ్డి ఒక ఫిర్యాదుదారుడి నుంచి లంచం డిమాండ్ చేశారు. బాధితుడి కుటుంబానికి చెందిన వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ూ నిషేధిత జాబితా నుండి తొలగించేందుకు వారు రూ. 5 లక్షలు లంచం కోరారు. ఇందులో భాగంగా రూ. 2.5 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వీరిని పట్టుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ సూచన మేరకు కావలి బాలకృష్ణ అనే ప్రైవేట్ వ్యక్తి ద్వారా ఈ సొమ్మును స్వీకరించారు. ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.మరో ఘటనలో, హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్ సబ్-డివిజన్ పరిధిలో గల మాదన్నపేట సెక్షన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పండాల సంధ్యారాకేష్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆరు కొత్త విద్యుత్ మీటర్లను మంజూరు చేయడానికి ఆయన రూ. 1.2 లక్షలు లంచం డిమాండ్ చేయగా, ఆ నగదును స్వీకరిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ సిటీ రేంజ్ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించి, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

# హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వర్ష సూచన..ఐఎండీ ప్రకటన



గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పలు జిల్లాల్లో అక్కడక్కడా చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.నేటి నుంచే వర్షాలు ప్రారంభమవుతాయని వాతావరణ శాఖ తెలపడంతో.. తీవ్రమైన ఉక్కపోత, వడగాడ్పులతో సతమతమవుతున్న ప్రజలకు ఇది పెద్ద ఊరట. రుతుపవనాల రాకతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడనుంది.

# కాక్రోచ్ పార్టీకి జగన్ మద్దతు.. అసలు అజెండా స్పష్టమవుతోందన్న పీవీఎన్ మాధవ్



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విభజనవాద శక్తులతో జగన్ చేతులు కలిపి తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలకు జగన్ మద్దతు ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు.అవినీతికి వ్యతిరేకంగా పోరాడతామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పుకునే సీజేపీ, అవినీతి ఆరోపణలతో ఈడీ, సీబీఐ కేసులను ఎదుర్కొంటున్న జగన్‌తో చేతులు కలపడం వారి అసలు ఉద్దేశాలను బయటపెట్టిందని మాధవ్ అన్నారు. గతంలో తన పాలనలో దేవాలయాల కూల్చివేతలు, రథాల దగ్ధం, విగ్రహాల ధ్వంసం వంటి చర్యలతో మత విద్వేషాలు రెచ్చగొట్టారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం అలాంటి శక్తులతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు.ప్రశాంత నిరసన ప్రజాస్వామ్య హక్కు అని, కానీ హింస, రాళ్లదాడి, పోలీసులపై దాడులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని మాధవ్ స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేస్తున్న పోలీసుల చర్యలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని మాజీ ముఖ్యమంత్రి చూడటం విచారకరమని అన్నారు. ప్రజాస్వామ్యం పేరుతో అస్థిరత, విధ్వంసం సృష్టించాలని చూస్తున్న శక్తులతో జగన్ చేస్తున్న రాజకీయ ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా తమ తీర్పును ఇస్తారని మాధవ్ పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ కిలారి దిలీప్ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మధ్య బలపడుతున్న బంధంపై విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థల కేసుల్లో ఉన్న జగన్‌తో కాంగ్రెస్ చేతులు కలపడం "విడ్డూరంగా" ఉందని వ్యాఖ్యానించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ గతంలో బోఫోర్స్, 2జీ స్పెక్ట్రమ్, కామన్వెల్త్ గేమ్స్ వంటి అనేక కుంభకోణాల్లో కూరుకుపోయిందని దిలీప్ గుర్తుచేశారు. అలాంటి పార్టీలు ఇప్పుడు బీజేపీపై 'ఓట్ల దొంగతనం' అంటూ విమర్శలు చేయడం సరికాదన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన, నకిలీ ఓట్లను తొలగించేందుకేనని, దీనికి రాజకీయ రంగు పులమడం తగదని హితవు పలికారు. వైసీపీ, కాంగ్రెస్ పార్టీల రాజకీయ వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, సరైన సమయంలో వారే తీర్పు ఇస్తారని దిలీప్ పేర్కొన్నారు.

# అందరూ జర్నలిస్టులే అయితే అదో పెద్ద సమస్య: సుప్రీంకోర్టు



ప్రతి పౌరుడూ తనను తాను జర్నలిస్ట్ అని చెప్పుకోవడం మొదలుపెడితే, అది అందరికీ ఇబ్బందులు సృష్టిస్తుందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో జరిగిన నిరసనలను కవర్ చేసిన ఫ్రీలాన్సర్లు, స్వతంత్ర జర్నలిస్టులు, రీల్స్ చేసేవారికి రక్షణ కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదిస్తూ.. ఫ్రీలాన్స్, స్వతంత్ర జర్నలిస్టులను ఢిల్లీ పోలీసులు గుర్తించడం లేదని, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతిస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. మీడియా సంస్థలు జారీ చేసిన ఐడీ కార్డులు ఉన్న జర్నలిస్టుల విధులకు ఆటంకం కలగకుండా జాతీయ స్థాయిలో ఒక ప్రోటోకాల్ రూపొందించాలని కోరారు. సమయంలో సీజేఐ సూర్యకాంత్ స్పందిస్తూ "ప్రతి ఒక్కరూ జర్నలిస్టుగా మారితే ఎలాంటి సమస్యలు వస్తాయో కూడా మనం ఆలోచించాలి" అని హెచ్చరించారు. ఆర్టికల్ 19 ప్రకారం భావప్రకటనా స్వేచ్ఛ ప్రతి పౌరుడికీ జర్నలిస్ట్ అయ్యే హక్కును ఇస్తుందా అనే దానిపై లోతైన పరిశీలన అవసరమని జస్టిస్ బాగ్చీ అభిప్రాయపడ్డారు. గుర్తింపు పొందిన, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, ఇన్ఫ్లుయెన్సర్లు, రీల్స్ చేసేవారికి వేర్వేరు స్థాయిల్లో రక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ఉన్న ప్రతిఒక్కరూ సోషల్ మీడియా పాప్యులారిటీ కోసం రీల్స్ చేస్తూ తమను తాము స్వతంత్ర జర్నలిస్టులుగా చెప్పుకుంటున్నారని తెలిపారు. మహిళా జర్నలిస్టులపై వేధింపులు జరగకుండా రక్షణ కల్పించడాన్ని సమర్థిస్తూనే, అదే రక్షణ మహిళా పోలీసు సిబ్బందికి కూడా వర్తించాలని అన్నారు.వివిధ వర్గాల జర్నలిస్టులకు అదనపు రక్షణ కల్పించే అంశంపై సమగ్ర విచారణ జరపాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. నిరసనల సమయంలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడులు, వేధింపుల ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, స్వతంత్ర విచారణ అవసరాన్ని పరిశీలిస్తామని సూచించింది.

# గుడ్ న్యూస్ చెప్పిన జియో.. 2030 నాటికి 6జీ నెట్ వర్క్..!




టెలికాం టెక్నాలజీలో తదుపరి దశకు జియో ప్లాట్‌ఫామ్స్ సన్నద్ధమవుతోంది. 2030 కల్లా 6జీ వాణిజ్యపరంగా ప్రారంభించేందుకు ఆ కంపెనీ సిద్ధమవుతుంది. సొంతంగా కొత్త మార్కెట్లలోకి ప్రవేశించకుండా, భాగస్వామ్యాల ద్వారా తన టెక్నాలజీని అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకువెళ్లాలని కూడా ఈ సంస్థ ఆలోచిస్తోంది. జియో ఐపీఓ మీడియా మీట్‌లో జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాష్ అంబానీ దీనిపై స్పందించారు. 6జీ ప్రమాణాల అభివృద్ధికి తమ సంస్థ దోహదపడుతోందని, తమ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ భారతదేశంలోనూ, విదేశాలలోనూ అవకాశాలను కల్పిస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. 6జీ టెక్నాలజీ ఇంకా ప్రామాణీకరణకు ముందు దశలోనే ఉందని, 2029 నాటికి ప్రమాణాలు ఏర్పడే అవకాశం ఉందని అంబానీ అన్నారు. 2030వ దశకం ప్రారంభంలో వాణిజ్యపరమైన విస్తరణలు మొదలవుతాయని అంచనా వేస్తున్నారు. జియో 6జీని ప్రధానంగా ఒక సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌గా చూస్తోందని, తన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌లో పెట్టుబడులు కొనసాగిస్తుందని ఆయన వివరించారు. "మాకు, 6జీ ఒక సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ కాబోతోంది. మేము మా సమగ్రమైన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌లో పెట్టుబడులు కొనసాగిస్తాము" అని అంబానీ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి, ప్రతి భారతీయుడికి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే జియో విస్తృత లక్ష్యమని ఆయన వివరించారు. రష్యాతో కాళ్లబేరానికి ట్రంప్.. డీజిల్ కొనుగోలుకు అమెరికా సిద్ధమని ప్రకటన.. ఆంక్షలు ఎత్తివేత.. జియో ప్లాట్‌ఫామ్స్ కొత్త మార్కెట్లలోకి నేరుగా ప్రవేశించకుండా స్థానిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా తన అంతర్జాతీయ వ్యాపారాన్ని విస్తరించుకోవాలని చూస్తోంది. తాము ప్రారంభించినది ఒక ప్రత్యేకమైన ప్లాట్‌ఫామ్, కేవలం హార్డ్‌వేర్ టెక్నాలజీ లేదా సాఫ్ట్‌వేర్ లైసెన్స్ అమ్మడం కన్నా, స్థానిక సంస్థలకు మేనేజ్డ్ సర్వీస్ భాగస్వామిగా మారడమే మా వ్యాపార నమూనా అని వివరించారు. కంపెనీ ఇప్పటికే తన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌ను సొంత నెట్‌వర్క్‌పై నిర్వహిస్తోందని, తమ తమ మార్కెట్లలో ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోగల తగిన భాగస్వాములను గుర్తించాలని కోరుకుంటున్నట్లు అంబానీ తెలిపారు.జి తాము కొత్త మార్కెట్లలోకి వెళ్లి ప్రవేశించాల్సిన అవసరం ఉందని నమ్మడం లేదన్నారు. తమ టెక్నాలజీ, ఎండ్-టు-ఎండ్ స్టాక్ ఆ భాగస్వాములకు కొత్త మార్కెట్ అవకాశాలను కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నాని పేర్కొన్నారు. జియో ప్లాట్‌ఫామ్స్‌కు ఉన్న నాలుగు కీలక అవకాశాల రంగాలను అంబానీ వివరించారు. మొబైల్ సేవలు, హోమ్ కనెక్టివిటీ, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్, దాని ప్రధాన సాంకేతికతల ద్వారా ఆదాయాన్ని సంపాదించడం. కంపెనీ సమగ్ర సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ విలువ గొలుసు అంతటా పాలుపంచుకునే సామర్థ్యాన్ని ఇస్తుందని, తద్వారా దాని ప్రస్తుత టెలికాం వ్యాపారానికి మించి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# వాహనదారులకు అలర్ట్.. పెట్రోల్‌పై పన్ను పెంపు, డీజిల్‌పై తగ్గింపు

## నేటి నుంచి అమల్లోకి..

అంతర్జాతీయ ఇంధన విఫణిలో ముడి చమురు ధరల తీవ్ర ఊగిసలాట, ఉద్రిక్తతల నడుమ భారత ప్రభుత్వం చమురు శుద్ధి కర్మాగారాల (రిఫైనరీలు) అదనపు లాభాలపై విధించే విండ్‌ఫాల్ పన్ను రేట్లను సవరించింది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధిస్తున్న ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని భారీగా మారుస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ వెల్లడించిన ఈ కొత్త పన్ను రేట్లు అక్టోబర్ 16, 2026 నుండి తక్షణమే అమల్లోకి వచ్చాయి. ప్రభుత్వం వెలువరించిన నూతన నిబంధనల ప్రకారం.. విదేశాలకు డీజిల్ ఎగుమతి చేసే కంపెనీలపై లీటరుకు రూ. 16గా ఉన్న అదనపు ఎక్సైజ్ సుంకాన్ని సగానికి పైగా తగ్గిస్తూ లీటరుకు రూ. 8.5గా నిర్ణయించారు. ఈ నిర్ణయం ద్వారా భారతీయ చమురు కంపెనీలకు విదేశీ విపణిలో డీజిల్ విక్రయాలపై గణనీయమైన ఊరట లభించనుంది. మరోవైపు పెట్రోల్ ఎగుమతులపై గతంలో లీటరుకు రూ. 0.5గా ఉన్న సుంకాన్ని నాలుగు రెట్లు పెంచి లీటరుకు రూ. 2.5 చేశారు. అయితే విమాన ఇంధనం ఎగుమతులపై విధించే పన్నులో మాత్రం కేంద్రం ఎలాంటి మార్పు చేయలేదు. సాధారణంగా అంతర్జాతీయ మార్కెట్లో గత 15 రోజుల సగటు ముడి చమురు ధరలను, రిఫైనరీల శుద్ధి మార్జిన్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రతి పక్షం రోజులకు ఒకసారి ఈ విండ్‌ఫాల్ లాభాల పన్నును సమీక్షిస్తుంది. యుద్ధ భయాలు, అంతర్జాతీయ సరఫరా కొరత లేదా ధరలలో ఆకస్మిక పెరుగుదల వల్ల చమురు ఉత్పత్తిదారులు, రిఫైనరీలు ఆర్జించే అసాధారణ (విండ్‌ఫాల్) లాభాలపై ఈ అదనపు పన్ను విధిస్తారు.




వాహనదారులకు బిగ్ షాక్.. పెట్రోల్ బంకుల్లో యూపీఐ బంద్.. ఓన్లీ క్యాష్ అంటున్న యజమానులు.. ఈ పన్ను సవరణల వల్ల సాధారణ ప్రయాణికులకు లేదా దేశీయ వాహనదారులకు ఎలాంటి వ్యత్యాసం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశీయంగా పంపుల వద్ద విక్రయించే పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల పై ఉన్న పన్ను నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుంది. ఈ నిర్ణయం కేవలం విదేశాలకు ఇంధనాన్ని ఎగుమతి చేసే రిఫైనరీల శుద్ధి మార్జిన్లు, రాబడులను మాత్రమే ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడం, హోర్ముజ్ జలసంధి సమీపంలో నౌకల రాకపోకలపై బెదిరింపులు రావడంతో గ్లోబల్ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు వి106 సమీపంలో, యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ వి98 వద్ద వర్తకమవుతున్నాయి. చమురు అవసరాల కోసం దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్‌కు అధిక ముడి చమురు ధరలు దేశీయ ద్రవ్యోల్బణం, దిగుమతి బిల్లు, రూపాయి మారకపు విలువపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ సవరణల ద్వారా ఎగుమతి సుంకాల ఆదాయాన్ని సమతుల్యం చేస్తూనే, దేశీయ అవసరాలకు ఇంధన కొరత ఏర్పడకుండా చూడటమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

# సుప్రీం కోర్టు తీర్పుతో భారీగా పడిపోయిన యెస్ బ్యాంక్ షేర్లు

## ఇక కోలుకోవడం కష్టమేనా

యెస్ బ్యాంకు సుప్రీం కోర్టు షాకిచ్చింది. యెస్ బ్యాంక్ చేపట్టిన రూ. 8,415 కోట్ల విలువైన అడిషనల్ టైర్-1 -1) బాండ్ల రద్దును గురువారం కొట్టివేసింది. ఈ పరిణామంతో ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యెస్ బ్యాంక్ షేర్లు 15% పడిపోయాయి. అక్టోబర్ 15న మధ్యాహ్నం 2:45 గంటల సమయానికి యెస్ బ్యాంక్ షేర్లు 15% క్షీణించి ఒక్కొక్కటి రూ. 18.02 వద్ద ట్రేడవుతున్నాయి. యెస్ బ్యాంక్‌లో దాదాపు 25% వాటాను కలిగి ఉన్న ఎస్‌ఎంబీసీ (సుమిటోమో మిట్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్), సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తలెత్తే ఈ ఆర్థిక బాధ్యతను ముందే ఊహించిందో లేదో ప్రస్తుతం స్పష్టత లేదు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ఏడాది మే నెలలో జపాన్‌కు చెందిన రెండవ అతిపెద్ద ఆర్థిక సంస్థ ఎస్‌ఎంబీసీ, యెస్ బ్యాంక్‌లో 20% వాటాను కొనుగోలు చేయడానికి అంగీకరించింది. ఆ తర్వాత ఆగస్టులో, ఈ వాటాను 24.99% వరకు పెంచుకోవడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమతి ఇచ్చింది. యెస్ బ్యాంక్‌లో ఎస్‌ఎంబీసీ చేసిన మొత్తం పెట్టుబడి దాదాపు రూ. 17,000 కోట్లుగా ఉంది.యెస్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటర్ చేపట్టిన -1 బాండ్ల రద్దు చట్టవిరుద్ధమని మరియు ఏకపక్షమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇది భారత ప్రభుత్వం గెజిట్ ద్వారా ప్రకటించిన 'ఫైనల్ రీకన్‌స్ట్రక్షన్ స్కీమ్' కు విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం నియంత్రణపరమైన అనిశ్చితిని సృష్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందిని అంచనా వేస్తున్నారు. పడిపోయిన నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్.. ఇంకా పడుతుందా..! ఏటీ-1 బాండ్లకు మెచ్యూరిటీ తేదీ ఉండదు. ఈ రుణ సాధనాలు అధిక రాబడిని అందిస్తాయి. కానీ అధిక నష్టభయాన్ని కూడా కలిగి ఉంటాయి. మార్చి 2020లో బెయిలౌట్‌లో భాగంగా యెస్ బ్యాంక్ రూ. 8,415 కోట్ల విలువైన ఏటీ-1 బాండ్లను రద్దు చేసింది. అటువంటి నిర్ణయం తీసుకునే అధికారం అడ్మినిస్ట్రేటర్‌కు లేదని పేర్కొంటూ బాండ్లను రద్దు చేయాలన్న యెస్ బ్యాంక్ నిర్ణయాన్ని బాంబే హైకోర్టు 2023 జనవరి 20న కొట్టివేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన యెస్ బ్యాంక్ తుది పునర్నిర్మాణ పథకం పరిధిలోకి ఏటీ-1 బాండ్ల రద్దు రాదని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లింది యెస్ బ్యాంక్. బాండ్లను రద్దు చేయడాన్ని కొట్టివేస్తూ బాంబే హైకోర్టు 2023లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు గురువారం సమర్థించింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.




# గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం.. ఏపీలో మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు..!



ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించనున్నారు. ఈ మేరకు కేంద్రం ఆమోదం ముద్ర వేసింది. వీటి నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి కూడా అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ ఎల్) సిద్ధమైనట్లు సమాచారం. ఈ రెండు విమానాశ్రయాల నిర్మాణానికి పౌర విమానయాన శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సైతం జారీ చేయటంతో.. విమానాశ్రయ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం, శ్రీకాకుళంలో విమానాశ్రయాల నిర్మాణానికి సివిల్ ఏవియేషన్ శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీ ఇచ్చింది.అదే విధంగా ఈ రెండు విమానాశ్రయాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ(ఏపీఏడీసీఎల్) ఏర్పాట్లు చేస్తోంది. రక్షణ మంత్రిత్వశాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్(డీజీసీఏ), ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ), ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల మార్గదర్శకాలకు లోబడి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసింది. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నుంచి ఎన్‌ఓసీ పొందాలని తేల్చి చెప్పింది. విమానాశ్రయాలను నిర్మించే ప్రదేశాలకు 150 కి.మీ. పరిధిలోని సివిలియన్ ఎయిర్‌పోర్టు లపై థర్డ్ పార్టీ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ రిపోర్టు అందించాలని గుర్తు చేసింది. రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో బ్యాంకు ఖాతాల్లో రూ.6 వేలు జమ..! నెట్ జీరో సాధించటానికి వీలుగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు తీసుకునే చర్యలను ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని పేర్కొంది. శ్రీకాకుళం విమానాశ్రయానికి ఈ ఏడాది మే 6న, కుప్పం విమానాశ్రయానికి జూన్ 15న ఏపీఏడీసీఎల్ సైట్ క్లియరెన్స్‌ల కోసం దరఖాస్తు చేశారు. మూడు, నాలుగు నెలల్లోనే అనుమతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా కుప్పం లో 1,788 ఎకరాల్లో విమానాశ్రయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 1,300 ఎకరాలు సేకరించింది. కుప్పం విమానాశ్రయాన్ని బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంతో బండ్లింగ్ చేయించాలని అధికారులు భావిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# 15 ఏళ్లకే పతకాలు.. ప్రధాని మోదీ ప్రశంసలకు వైభవ్ సూర్యవంశీ రియాక్షన్ వైరల్!



ఆసియా క్రీడలు 2026లో అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించిన భారత క్రీడాకారులను ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా సన్మానించారు. గురువారం ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో జరిగిన ఈ అభినందన సభలో ప్రధాని చేసిన కొన్ని వ్యాఖ్యలు, వాటికి ఓ యువ క్రీడాకారుడి స్పందన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత క్రికెట్ జట్టు సభ్యుడు, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఐచి-నగోయా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు చారిత్రాత్మక విజయాలు సాధించారని, ఎన్నో రికార్డులు బద్దలు కొట్టారని కొనియాడారు. ఈ క్రమంలో ఆయన యువ క్రీడాకారుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈసారి ఆసియా క్రీడల్లో భారత జట్టులో 15 నుంచి 17 ఏళ్ల వయసున్న క్రీడాకారులు ఎందరో ఉన్నారు. ఇంత చిన్న వయసులోనే వారు అద్భుతమైన ప్రదర్శనతో దేశ ప్రతిష్ఠను పెంచారు. దేశ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. విజయం సాధించడానికి వయసు అడ్డంకి కాదని ఇది నిరూపిస్తోంది. క్రీడల్లో చిన్న వయసులో ప్రారంభించడమే అదనపు ప్రయోజనంగా మారుతుంది" అని మోదీ అన్నారు.ప్రధాని ఈ మాటలు చెబుతున్నప్పుడు, ఆయన నేరుగా వైభవ్ పేరు ప్రస్తావించకపోయినా, కెమెరాలన్నీ అక్కడే ఉన్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ వైపు తిరిగాయి. ప్రధాని ప్రశంసలకు వైభవ్ ముఖంలో గర్వంతో కూడిన చిరునవ్వు విరిసింది. ఈ దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.చిన్న వయసులోనే క్రీడా ప్రతిభను గుర్తించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ తెలిపారు. 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయసున్న పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారికి శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. "ఖేలో ఇండియా, ఎమర్జింగ్ ఖేలో ఇండియా ద్వారా రాబోయే సంవత్సరాల్లో వేలాది మంది కొత్త క్రీడాకారులకు అవకాశాలు లభిస్తాయి" అని ఆయన వివరించారు.అలాగే, మహిళా క్రీడాకారులను ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. భారత్ సాధించిన 85 పతకాలలో 38 పతకాలను మహిళా అథ్లెట్లే గెలుచుకున్నారని, వాటిలో 11 స్వర్ణాలు ఉన్నాయని గుర్తుచేశారు. "ఈ పతకాలు కేవలం సంఖ్యలు కావు, ఇది నవ భారతానికి నిదర్శనం" అంటూ మహిళా శక్తిని కొనియాడారు.

# మద్యానికి బానిసై 26 రోజుల చికిత్స.. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్ల తీసిన స్టార్ బౌలర్ కష్టాలు!




ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్న భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను బయటపెట్టాడు. విడాకుల తర్వాత మద్యం అలవాటు మితిమీరిందని, మానసికంగా కుంగిపోయానని తెలిపాడు. పరిస్థితి చేయి దాటకముందే మేల్కొని పునరావాస కేంద్రంలో 26 రోజులు గడిపినట్లు వెల్లడించాడు. మాజీ భారత ఓపెనర్ ఆకాశ్ చోప్రాతో పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నాడు.'మొదట్లో చిన్న వయసు.. స్నేహితులతో పార్టీలు చేసుకునేవాడిని. 2011లో తొలిసారి ఐపీఎల్ ఆడాను. జీవితంలో సమతూకం అవసరమని ఏబీ డివిలియర్స్ ఒకసారి చెప్పాడు. వినడానికి సులువుగానే అనిపించినా ఆచరించడం అంత తేలిక కాదు. విడాకుల తర్వాత పరిస్థితులు మితిమీరిపోయాయి. మానసిక స్థితి కూడా బాగాలేదు. ఇలాగే కొనసాగితే నాకు ఎంతో ఇష్టమైన క్రికెట్‌ను కోల్పోతానని అర్థమైంది. అందుకే మద్యానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా" అని చాహల్ చెప్పాడు. ఆ నిర్ణయం తన వ్యక్తిగత జీవితంలో పెద్ద మార్పు తీసుకొచ్చిందని, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం నేర్చుకున్నానని తెలిపాడు.వ్యక్తిగత జీవితంలోని విషయాలు బహిరంగ చర్చకు రావడం తనను బాధించిందని చాహల్ వెల్లడించాడు. దాని ప్రభావం ఆటపైనా పడిందన్నాడు. మానసికంగా పూర్తిస్థాయిలో సిద్ధంగా లేనందున కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. ఆ సమయంలో ఆందోళనతో పాటు పానిక్ అటాక్స్ కూడా ఎదురయ్యాయని వివరించాడు. గుండె వేగంగా కొట్టుకోవడం, ముఖం బిగుసుకుపోవడం, మాట్లాడలేకపోవడం వంటి లక్షణాలు కనిపించేవని తెలిపాడు. తన పరిస్థితిని గుర్తించి క్రికెట్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నానన్నాడు.కుటుంబం, సన్నిహిత మిత్రులు కష్టకాలంలో తనకు అండగా నిలిచారని చాహల్ చెప్పాడు. మద్యానికి దూరమైన తర్వాత శారీరకంగా కూడా మెరుగయ్యానని, జిమ్, ఫీల్డింగ్ సాధనపై శ్రద్ధ పెట్టగలిగానని తెలిపాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ తనపై రూ.18 కోట్లు పెట్టి నమ్మకం ఉంచిందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనుకున్నానని చెప్పాడు. ఐపీఎల్‌లో 188 మ్యాచ్‌లు ఆడిన చాహల్ 233 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

# రింకూ సింగ్‌ను ఎందుకు పక్కనపెట్టారు టీమిండియాకు వసీం జాఫర్ కీలక సూచన



వెస్టిండీస్‌తో నాలగో టీ20లో 248 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఐదో నంబర్‌లో రింకూ సింగ్ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ అభిప్రాయపడ్డాడు. మధ్య ఓవర్లలో రింకూ లాంటి ఫినిషర్ జట్టుకు ఎంతో అవసరమని చెప్పాడు. బ్యాటర్‌గా రింకూ మిగతా ఆటగాళ్ల కంటే ఎంతో ముందున్నాడని వ్యాఖ్యానించాడు.జాఫర్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. ఐదు, ఆరు స్థానాల్లో రింకూ అద్భుతంగా ఆడగలడని, పైగా అతడు ఎడమచేతి వాటం బ్యాటర్ అని పేర్కొన్నాడు. కేవలం బౌలింగ్ చేయలేడనే కారణంతో అతడిని జట్టులోకి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నాడు. ఐపీఎల్ వంటి ఫ్రాంచైజీ క్రికెట్‌లో రింకూ ఎన్నో మ్యాచ్‌లను ఒంటిచేత్తో గెలిపించాడని గుర్తుచేశాడు.ఈ ఏడాది టీ20ల్లో రింకూ 13 మ్యాచ్‌ల్లో 152 పరుగులు చేశాడు. అయితే ఐదు, ఆరు స్థానాల్లో అతడి గణాంకాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ స్థానాల్లో 22 ఇన్నింగ్స్‌లు ఆడి 518 పరుగులు సాధించాడు. 43.16 సగటుతో పాటు 156కు పైగా స్ట్రైక్‌రేట్ నమోదు చేశాడు. రెండు అర్ధశతకాలు కూడా బాదాడు. జింబాబ్వే పర్యటన తర్వాత అతడికి భారత జట్టులో చోటు దక్కలేదు.నమన్ ధీర్ బౌలింగ్‌పైనా జాఫర్ స్పందించాడు. అతడితో నాలుగు ఓవర్లు వేయించాలని ఆశించడం అత్యాశే అవుతుందని అన్నాడు. ముఖ్యంగా పవర్‌ప్లే తర్వాత వైవిధ్యం లేని ఆఫ్‌స్పిన్నర్లు పరుగులు నియంత్రించడం కష్టమని చెప్పాడు. అయితే టీ20ల్లో కొనసాగాలంటే నమన్ బ్యాటింగ్‌లోనూ రాణించాలని సూచించాడు. గత మూడు ఇన్నింగ్స్‌ల్లో అతడు 14 పరుగులే చేశాడునాలుగో టీ20లో షాయ్ హోప్ 50 బంతుల్లో అజేయంగా 102 పరుగులు చేయడంతో వెస్టిండీస్ 247/3 స్కోరు సాధించింది. భారత్ తరఫున సంజూ శాంసన్ 22 బంతుల్లో 56 పరుగులతో మెరిశాడు. తిలక్ వర్మ (43), నితీశ్ కుమార్ రెడ్డి (41) 70 పరుగుల భాగస్వామ్యంతో ఆశలు రేపినా.. వారి వికెట్లు పడటంతో భారత్ వెనుకబడింది. చివరి ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ చేతికి గాయం కావడంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో భారత్ లక్ష్యానికి 25 పరుగుల దూరంలో నిలిచింది.ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైంది. సిరీస్ విజేతను తేల్చే చివరి టీ20 అక్టోబర్ 17న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది.



# పులి నేపథ్యంలో సాగే కథతో?

మెగా హీరో సాయిదుర్గతేజ్ ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు' సినిమా చేస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్నది. ఈ సినిమా తర్వాత 'సేవ్ ది టైగర్స్'ఫేం తేజ కాకుమాను దర్శకత్వంలో సాయిదుర్గతేజ్ ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇటీవలే క్లాప్ కొట్టారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నది. 'కాంతార'ఫేం సప్తమి గౌడ ఈ సినిమాలో కథానాయికగా ఖరారైంది. ఇదిలావుంటే.. ఈ సినిమా కథాంశం విషయంలో ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. అటవీ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పులి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందట. అందుకే.. పులికి సంబంధించిన సన్నివేశాలను ప్రీ విజువలైజేషన్ చేశారట. భారీ స్థాయిలో సీజీ వర్క్ అవసరమైన సినిమా ఇదని సమాచారం. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసిన తర్వాతే సెట్స్ పైకి వెళ్లాలని దర్శకుడు తేజ కాకుమాను ఫిక్స్ అయ్యారట. ఈ నెలాఖరునే తొలి షెడ్యూల్ మొదలవుతుందని తెలిసింది. తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.



## మూవీ లవర్స్‌కు గుడ్ న్యూస్..
# వైజాగ్‌లో చిరంజీవి నయా ప్లాన్..!

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. విశ్వంభర, కాకా సినిమాతోపాటు శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమా చేస్తున్నాడు. కాగా చిరుకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. త్వరలోనే చిరంజీవి ఫిల్మ్ ఎగ్జిబిషన్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఏసియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌కు ఔశీతీశ్రీ'ం ఝుతీస్త్రవర్ ూఎతీవవఅ (ప్రపంచ అతిపెద్ద థియేటర్)ను తీసుకురాబోతున్నాడు. అంతేకాదు ఏపీలోని విశాఖపట్నం కొత్త మల్టీ స్క్రీన్ థియేటర్‌ను నిర్మించాలనే ప్లాన్ కూడా చేస్తున్నాడట. గరివిడి లక్ష్మి మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఏపీ మంత్రి గంటా శ్రీనివాస్ రావు ఈ వార్తను షేర్ చేశారు. చిరంజీవితో గంటా శ్రీనివాస్ రావుకు మంచి అనుబంధం ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలే గంటా శ్రీనివాస రావు చిరంజీవిని కలవగా.. వైజాగ్‌లో న్యూ మల్టీప్లెక్స్ థియేటర్ విషయం తెరపైకి వచ్చింది. చిరంజీవికి కెరీర్ తొలినాళ్ల నుంచి వైజాగ్‌తో చాలా అటాచ్‌మెంట్ ఉందని తెలిసిందే. ఈ నేపథ్యంలో వైజాగ్‌లో మల్టీప్లెక్స్ నిర్మించేందుకు ప్లాన్ చేయడం అక్కడి అభిమానులకు శుభవార్తే అని చెప్పాలి.

# ముగ్గురు హీరోయిన్లతో.. సందీప్ కిషన్



హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'కరికాల' ఘనంగా ప్రారంభమైంది. యుగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. భారీ ఊహా ప్రపంచం నేపథ్యంలో రెండు భాగాలుగా రూపొందనున్న ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా, గాయత్రి భరద్వాజ్, సాక్షి మడోల్కర్ కథానాయికలుగా నటిస్తున్నారు. గురువారం నిర్వహించిన పూజా కార్యక్రమంతో ఈ సినిమా ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి నటుడు ఆది సాయి కుమార్ గౌరవ దర్శకత్వం వహించారు. వచ్చే వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు.

**కెరీర్‌లోనే ఉత్తమ చిత్రంగా..**

ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ.. 'కరికాల' కథను రెండు భాగాలుగా చెప్పినా ఎక్కడా బోర్ అనిపించలేదని తెలిపారు. గత ఆరు, ఏడు నెలలుగా దర్శకుడు యుగంధర్ ముని ప్రీ ప్రొడక్షన్ కోసం ఎంతో కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఈ చిత్రం తన కెరీర్‌లోనే ఉత్తమ చిత్రంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీచరణ్ పాకాల అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.

**తేదీలు ఖరారు**

'కరికాల' చిత్రాన్ని రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మేకర్స్ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తొలి భాగం 2027 జూలై 2న, రెండో భాగం అదే ఏడాది అక్టోబర్ 28న విడుదల కానుంది. సందీప్ కిషన్ కెరీర్‌లో ప్రత్యేకమైన చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్న ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటిస్తుండటం, నాగలోకం, వానర లోకం వంటి విభిన్న నేపథ్యాలు ఉండటం ఆసక్తిని పెంచుతున్నాయి.

# పెళ్లికి ఇంకా టైముంది!



గత కొన్నేళ్లుగా సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటున్నది మలయాళీ సోయగం అనుపమ పరమేశ్వరన్. మహిళా ప్రధాన చిత్రాలతో పాటు ప్రధానస్రవంతి చిత్రాల్లో కథానాయికగా రాణిస్తూ సత్తా చాటుతున్నది. తాజాగా ఈ భామ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నది. తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, వీకే నరేష్ ప్రధాన పాత్రల్లో భద్రప్ప గాజుల దర్శకత్వంలో బూసం జగన్‌మోహన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా గురువారం అనుపమ పరమేశ్వరన్ విలేకరులతో సినిమా సంగతుల్ని పంచుకుంది. ఈ సినిమాలో తాను స్వతంత్ర్య భావాలు కలిగిన కీర్తి అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తన నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్ర ఇదని పేర్కొన్నది. ఆమె మాట్లాడుతూ 'తెలంగాణ పెళ్లి నేపథ్యంలో ఆద్యంతం వినోదప్రధానంగా సాగే చిత్రమిది. మా కేరళ వివాహ వేడుకల్లో పూర్తిగా శాకాహారమే వడ్డిస్తారు. కానీ తెలంగాణ పెళ్లిలో నాన్‌వెజ్ పెడతారని ఈ సినిమా ద్వారానే తెలుసుకున్నా. ఈ కథలో పాత్రలన్నీ స్ట్రగుల్ పడుతుంటాయి. కానీ వాళ్ల కష్టాల నుంచే మంచి కామెడీ పుడుతుంది' అని చెప్పింది. పెళ్లెప్పుడు చేసుకుంటారనే ప్రశ్నకు జవాబిస్తూ 'నా పెళ్లి విషయంలో మా పెరెంట్స్ నుంచి ఎలాంటి ఒత్తిడిలేదు. ఇష్టమైనప్పుడు చేసుకో అంటున్నారు. నా పెళ్లికి ఇంకా టైముంది అనుకుంటున్నా' అని చెప్పింది. 'క్రేజీ కల్యాణం'లోని కీర్తి పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని, ప్రస్తుతం తమిళ, మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేస్తున్నానని, అవన్నీ వేటికవే విభిన్నమైన పాత్రలని అనుపమ పరమేశ్వరన్ చెప్పింది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040